
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 22, నవంబర్ 2024 | 16 పేజీలు


## యాదగిరీషుని సేవలో రాచకొండ సీపీ, డీసీపీ



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహా స్వామి వారిని గురువారం రాచకొండ పోలీసు కమీషనర్ సుధీర్‌బాబు, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీసు రాజేష్‌చంద్రలు దర్శించుకున్నారు.

2లో...




## బేసిక్ ఇండెక్షన్ ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి

### ట్రైనీ కానిస్టేబుళ్ళ పాసింగ్ అవుట్ పరేడ్‌కి ముఖ్యతిదిగా హాజరైన రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు

### ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందిస్తూ ప్రాణవాయువులా పనిచేయాలి సీపీ రాచకొండ

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త : నవంబర్ 21 పోలీస్ శాఖలో అంకిత భావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలినల్లగొండ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో తొమ్మిది నెలల బేసిక్ ఇండెక్షన్ ట్రైనింగ్ సంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి, నారాయణపేట మరియు నిర్మల్ జిల్లాలకు చెందిన 265 మంది ఏ.ఆర్ ట్రైనీ కానిస్టేబుళ్ళ పాసింగ్ అవుట్ పరేడ్ కి ముఖ్యతిదిగా రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు ఐపీఎస్, సూర్యాపేట జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ హాజరైనారు.

2 లో..



# ఇదేమీ విడ్డూరమో

### కమీషన్ ఏమో కొనుగోలు నిర్వహాకులకు

### ఖర్చులేమో కర్షకులకా ..?

### అన్నదాతలకు దరి చేరని హామాలీ చార్జీలు

### యాదాద్రి జిల్లాలో పేరుకుపోయిన రూ.25.36కోట్ల బకాయిలు

### మీనామేషాలు లెక్కిస్తున్న అధికార యంత్రాంగం

భువనగిరి, ప్రభాతవార్త : ఎన్నో వ్యయ ప్రయాసాలు ఎదుర్కొని పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి అన్నదాతలు అరిగోసలు పడుతున్నా కన్నీళ్ళ వెతలు అన్ని... ఇన్ని కావు. ఇన్ని సమస్యలను దిగమింగుతూ దొరికిన చోటెళ్ళ అప్పుసప్పులు చేసి హామాలీ చార్జీలను చెల్లించి ధాన్యాన్ని తూకం వేసుకుంటూ పోతున్నారే తప్ప ప్రభుత్వం నుంచి హామాలీ చార్జీల కింద రైతుల ఖాతాలో జమ కావాల్సిన నిధులు గత 8 యేండ్లుగా దిక్కుమొక్కు లేకుండా పోయింది. ఇదిలా ఉండగా ... 2017 -2018 ఖరీఫ్, రబీ పంట కాలం నుంచి 2023 -2024 ఖరీప్ రబీ పంట కాలం వరకు జిల్లాలో సుమారుగా 36,22,895 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

2 లో..

## వరికొయ్యలను కాల్చొద్దు

# కలియదున్నాలి



### జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్

చిట్యాల రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త : రైతులు వరికొయ్యలను కాల్చితే భూమి సారాన్ని కోల్పోవడమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని, పొలాన్ని కలియ దున్నితేనే పంటకు మేలు జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ అన్నారు.

2 లో..

## ఆశల పల్లకీలో

# అన్నదాతలు

### రైతు భరోసాపై తప్పని నిరీక్షణలు

### కరువైన ప్రభుత్వ స్పష్టత

### కదలని నిధుల విడుదల దస్త్రం

### మంత్రి పర్యటనపై కర్షకుల గంపెడాశలు

భువనగిరి, ప్రభాతవార్త : యాసంగి పెట్టుబడి సహాయంపై యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్నదాతలు ఆశల పల్లకీలో ఉన్నారు. గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిష్టాత్మకంగా రైతుబంధు పథకానికి శ్రీకారం చుట్టింది.

2 లో..

# ఇదేమీ విడ్డూరమో

మొదటి పేజి తరువాయి...

ఇందుకు గాను ప్రభుత్వం నుంచి రైతులకు రూ.6,234.91 కోట్ల డబ్బులను రైతుల ఖాతాలో జమ చేశారు. కాగా .. కొనుగోలు కేంద్రాలను నిర్వహించినందుకు గాను క్షేత్రస్థాయిలోని కేంద్రాలకు ప్రభుత్వం నుంచి కమీషన్ రూపకంగా రూ.91.07 కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి అందాయి. వాస్తవంగా జిల్లాలో గత 8 యేండ్లుగా 3,62,28,950 క్వింటాల ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తుండగా ప్రభుత్వం క్వింటాల వరి ధాన్యాన్ని మిల్లులకు ఎగుమతి చేసేందుకు హమాలీ చార్జీల కింద సుమారుగా క్వింటాకు రూ.7చొప్పున రూ.25.36 కోట్లు రైతుల ఖాతాలో జమ కావాల్సి ఉంది. వాస్తవంగా క్షేత్రస్థాయిలో మాత్రం క్వింటాకు ధాన్యం తూకం వేసేందుకు హామాలీలకు రైతులు రూ.60ల చొప్పున 2023 -2024 ఖరీఫ్, రబీ పంట కాలం నాటికి సుమారుగా రూ.217.కోట్ల 37లక్షల 37వేల చెల్లించినట్లు తెలుస్తుంది. ప్రభుత్వం వ్యవసాయ రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించి అందుబాటులోనే ధాన్యం కొనుగోలు చేయడానికి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కనీసం కేంద్రాల నిర్వహకులు ప్యాడీ క్లీనింగ్ మిషన్‌లు ఏర్పాటు చేయకపోయినా ఏర్పాటు చేసినట్లు, ఇతర సౌకర్యాలు కల్పించినట్లు దర్జాగా ప్రతి పంట కాలంలో లక్షల రూపాయలను కనికట్టు లెక్కలు చూపుతూ కరగదీస్తున్నారే తప్ప కర్షకుల కన్నీళ్లు తూడిచే నాధుడే కరువయ్యారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత 8 యేండ్లుగా కర్షకులకు చేరాల్సిన హామాలీ చార్జీలు చెల్లించడానికి అధికార యంత్రాంగం మీనా మేషాలు లెక్కిస్తుందే తప్ప తమ గోస తీర్చే వారే లేకుండా పోయారని వ్యవసాయ రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ... 2017,2018 ఖరీఫ్ పంట కాలంలో 1,15,700ల మెట్రిక్ టన్నులు, రబీ పంట కాలంలో 2లక్షల 5వేల 518 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి ఖరీదు చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అదే 2018 - 2019 సంవత్సరంలో ఖరీఫ్ పంట కాలంలో 1,69,499 మెట్రిక్ టన్నులు,



రబీ పంట కాలంలో 2లక్షల 4వేల845 మెట్రిక్ టన్నులు, 2019 -20 సంవత్సరంలో 1,89,822 మెట్రిక్ టన్నుల ఖరీఫ్ పంట కాలంలో 3,18,346 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేసినట్లు, 2020 -21 సంవత్సరంలో ఖరీఫ్ పంట కాలంలో 2లక్షల 2వేల 668 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, రబీ పంట కాలంలో 4,23,622 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేసినట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. అదే 2021 -2022 సంవత్సరంలో ఖరీఫ్ పంట కాలంలో 2,83,54 మెట్రిక్ టన్నుల ఖరీఫ్ పంట కాలంలో 2,05,451 మెట్రిక్ టన్నుల, 2022 -23వ సంవత్సరంలో ఖరీఫ్ పంట కాలంలో 2,83,133 మెట్రిక్ టన్నుల, రబీ పంట కాలంలో 4,04,349 మెట్రిక్ టన్నుల, 2023 -24వ సంవత్సరంలో ఖరీఫ్ పంట కాలంలో 2,65,197 మెట్రిక్ టన్నులు, ఖరీఫ్ పంట కాలంలో 3,51,623 మెట్రిక్ టన్నుల చొప్పున యాదాద్రి భువనగిరి జిల్లాలో 36,22,895 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రికార్డు స్థాయిలో రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించినా నిత్యం అన్నమో రామచంద్రా అని అరిగోసలు పడుతూ ... ధాన్యాన్ని అమ్ముకున్న కర్షకులకు మాత్రం కన్నీళ్ళే మిగిలిస్తున్నారు తప్ప కనీసం 8 యేండ్లుగా హామాలీ చార్జీలు సైతం చెల్లించలేని నిస్సాహయ స్థితిలో పాలకులు ఉండడం గమనార్హం.

## యాదగిరీషుని సేవలో రాచకొండ సీపీ, డీసీపీ



మొదటి పేజి తరువాయి...

దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న వీరికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శన ఏర్పాట్లను గావించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేయగా, దేవస్థాన అధికారులు స్వామి వారి ప్రసాదం, మెమోంటోను బహూకరించారు.

## బేసిక్ ఇండెక్షన్ ట్రైనింగ్

# విజయవంతంగా పూర్తి

మొదటి పేజి తరువాయి...





ఈ కార్యక్రమంలో తొమ్మిది నెలల శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న ట్రైని కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ వీక్షించి రాచకొండ సి పి మాట్లాడుతూ 9 నెలలు ఎంతో క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైని కానిస్టేబుల్ కు అభినందనలు తెలియజేస్తూ పోలీస్ శాఖలో అంకిత భావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.ఇక్కడ మంచి ఆక్సిజన్ పొందుతూ శిక్షణ పూర్తి చేసుకున్నారు.ఇకనుంచి నూతన ఉత్సాహంతో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ ప్రాణవాయువు లాగా పనిచేయాలని అన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్నపుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్ గా ఉండాలన్నారు. పోలీసుశాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్ కు సూచించారు. ఎంతో కష్టబడి చదివించిన తల్లితండ్రుల కలల్ని సాకారం చేయాలని అన్నారు.మీరు ఈ తొమ్మిది నెలల ట్రైనింగ్ మీ యొక్క 36 సంవత్సరాలు సర్వీస్ పూర్తి అయ్యేవరకు ఇక్కడ శిక్షార్థులు నేర్పిన శిక్షణా తోడ్పడుతుందని అన్నారు. అనంతరం శిక్షణా కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బెస్ట్ అల్ రౌండర్ జె.అనిల్,బెస్ట్ ఇండోర్ ఆర్.మహేష్,బెస్ట్ ఔట్ డోర్ ముజిబుద్దిన్,బెస్ట్ ఫైరర్ టీ. ప్రశాంత్, పరేడ్ కమండర్ నరేష్ గార్లకు అవార్డులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డీటీసీ రమేష్,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రాములు నాయక్, డిటిసి డియస్పి విఠల్ రెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి,ఏ. ఆర్ డీఎస్పీ శ్రీనివాస్,సిఐలు డానియల్ రాజశేఖర్ రెడ్డి,రాజు ఆర్.ఐలు హరిబాబు, శ్రీను,సంతోష్ , యస్.ఐలు బాబు,ప్రవీణ్, శ్రీనివాస్, భరత్ ఆర్.యస్.ఐ అఖిల్ చంద్ర, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య మరియు ఇండోర్,అవుట్ డోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వరికొయ్యలను కాల్చొద్దు... కలియదున్నాలి

మొదటి పేజి తరువాయి...

చిట్యాల మండలం సుంకెనపల్లి గ్రామ శివారులోని రైతు గంగాపురం ఊషయ్య వ్యవసాయ క్షేత్రాన్ని గురువారం ఆయన మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబుతో కలిసి సందర్శించి మాట్లాడారు. రైతులు వరి పంట కోశాక.. కొయ్యలకు నిప్పుపెట్టకుండా పొలంలో మిగిలిన తేమను ఉపయోగించుకొని కొయ్యలను కలియ దున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుందన్నారు. వరికొయ్యలకు నిప్పుపెట్టడం వల్ల గాలి, నేల కలుషితం కావడంతో పాటు పంటలకు మేలుచేసే మిత్ర పురుగులు, వానపాములు వంటివి చనిపోతాయని, దీంతో సమతుల్యత దెబ్బతిని భూసారం తగ్గిపోతుందని వివరించారు. దున్నే ముందు ఎకరా భూమిలో తప్పనిసరిగా సింగిల్ సూపర్ ఫాస్పేట్ ( ఎస్ఎస్పీ) రెండు బస్తాలు చల్లితే వరికొయ్యలు, గడ్డి మొక్కలు తొందరగా కుళ్లిపోయి ఎరువుగా మారడటంతో దిగుబడి పెరుగుతుందని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించొచ్చని తెలిపారు. అంతకుముందు మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో నిల్వఉన్న ఎరువులను ఆయన పరిశీలించారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచాలని, రైతులకు విక్రయించిన ఎరువుల వివరాలను ఎప్పటికప్పుడు ఈపాస్ ద్వారా నమోదు చేయాలని సీఈవో దంటిక రాజమల్లయ్యకు సూచించారు. అనంతరం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం చేయకుండా, రైతులు ధాన్యాన్ని తెచ్చిన వెంటనే తూకం వేయాలని, సేకరించిన ధాన్యాన్ని లోడ్ చేయించి మిల్లులకు పంపాలని నిర్వాహకులను ఆదేశించారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారి వీణకుమారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆశల పల్లకీలో అన్నదాతలు

మొదటి పేజి తరువాయి...

10 విడతలుగా రైతుబంధు నిధులను రైతుల ఖాతాలో జమ చేస్తూ వచ్చింది. ఇదిలా ఉండగా .. .గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు నిధులను ఎకరాకు రూ.5వేల నుంచి రూ.7500లకు పెంచుతూ రైతు భరోసా కింద ఆపన్నహస్తం అందిస్తామని ఇచ్చిన హామీ నేటికి నెరవేర్చలేదు. వానాకాలానికి సంబంధించిన రైతు బంధు నిధులు పంపిణీకు నోచుకోకుండా పోవడంతో కర్షకుల నుంచి ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ఇప్పటి వరకు యాసంగి సీజన్‌లో రైతులకు చెందాల్సిన పెట్టుబడి సహాయం (రైతుభరోసా నిధులు) అందుతాయని గంపెడాశలతో అన్నదాతలు నిరీక్షణలు చేస్తున్నా .. ప్రభుత్వం నుంచి స్పష్టత కరువైంది. నేడు యాదాద్రి జిల్లాలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించే అవకాశాలు ఉండడంతో రైతు భరోసాపై స్పష్టమైన ప్రకటన వస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా ... ఇప్పటి వరకు జిల్లాలో 15 మండలాల పరిధిలోని 421 గ్రామపంచాయతీల పరిధిలో గల సుమారుగా 2,71,590 మంది రైతులకు గాను సుమారుగా 3090కోట్ల నిధుల రైతుబంధు పథకం కింద రైతుల ఖాతాలో జమ అయ్యాయి. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తామన్న రైతు భరోసాపై నేటికి స్పష్టత లేకపోవడంతో వ్యవసాయ రైతాంగ కుటుంబాలు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. 2018 -19 వానాకాలం పంట కాలంలో జిల్లాలో రూ.203.42 కోట్లు, 2018 -19 యాసంగి పంట కాలంలో రూ.198.87 కోట్లు, 2019 -20 వానాకాలం పంట కాలంలో రూ.216.93 కోట్లు, 2019 -20 యాసంగి పంట కాలంలో రూ.153.88 కోట్లు, 2020 -21 వానాకాలం పంట కాలంలో 285.45 కోట్లు, 2020 -21 యాసంగి పంట కాలంలో రూ.289.17 కోట్లు, 2021 -22 వానాకాలం పంట కాలంలో రూ.287.88 కోట్లు, 2021-22 యాసంగి పంట కాలంలో రూ.291.97 కోట్లు, 2022 -23 వానాకలం పంట కాలంలో 293.39కోట్లు, 2022 -23 యాసంగి పంట కాలంలో రూ.287.50కోట్లు, 2023 -2024 వానాకాలం పంట కాలంలో రూ.294.41 కోట్లు, 2023 -24 యాసంగి పంట కాలంలో 293.63కోట్ల నిధులను రైతు బంధు నిధుల కింద రైతుల ఖాతాలో సంబంధిత అధికారులు జమ చేశారు. గత సంవత్సరం యాసంగి పంట కాలంలో జిల్లాలో 2,48,536 మంది రైతులకు వానాకాలం పంట కాలంలో 2,66,881 మంది రైతుల ఖాతాలో రైతు బంధు నిధులు జమ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. గత ప్రభుత్వంలో సీజన్‌కు ముందే రైతుల దరికి రైతుబంధు నిధుల రూపంలో పెట్టుబడి సహాయం అందితే ఏడాది కాలంగా రైతు భరోసాపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన విధి విధానాలు వెలువడక పోవడంతో కొంత గందరగోళం చోటుచేసుకున్నా నేడు జిల్లాలో పర్యటించనున్న వ్యవసాయ శాఖ మంత్రి పర్యటనతో ఆయినా స్పష్టత వస్తుందేమోనని జిల్లా పరిధిలోని అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం కృషి





## : జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 21:** మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. గురువారం హాలియాలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళ శక్తి క్యాంటీన్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా మహిళల శక్తి కార్యక్రమాల లో భాగంగా,రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తి క్యాంటీన్లు బ్యాక్, సోలార్ పవర్ జనరేషన్, ఉచిత బస్సు ,మొబైల్ ఫిష్ అవుట్ లెట్లు ,మిల్క్ పార్లర్లు వంటి సౌకర్యాలను కల్పిస్తున్నమని తెలిపారు .మహిళా సంఘాలలో ఇప్పటివరకు చేరని సభ్యులను గుర్తించి కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఎవరైనా సహజ మరణం పొందినట్లయితే రెండు లక్షల జీవిత భీమా,ప్రమాదంలో మరణిస్తే 10 లక్షలు,అంగ వైకల్యం కలిగితే 5 లక్షల రూపాయల బీమా సౌకర్యానికి కలుగజేస్తున్నదని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో బ్యాంకు లింకేజీ కింద 1500 కోట్ల రూపాయల రుణాలు ఇప్పించనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సంబరాలలో భాగంగా గ్రామాలలో తెలంగాణ సంబరాలు కింద మండలం పరిధిలో మండల సమాక్య సమా వేశాలను ఈ నెల18 న పూర్తి చేయడం జరిగిందని, ప్రస్తుతం గ్రామాలలో గ్రామ సమాఖ్యా సమావేశాలు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు చేస్తున్న అన్ని కార్యక్రమాలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు సంబంధించిన అమలు చేసే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, గతంలో మహిళలకు 800 కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు మాత్రమేఇవ్వగా, ఇప్పుడు 1500 కోట్లు ప్రభుత్వం ఇవ్వనున్నదని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రైతు కూలీలకు ఉపాధి హామీ పనులను కల్పించాలని నాయకులు కోరగా వారి కోరిక మేరకు 100 రోజుల పనిని కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ ఎడవల్లి అనుపమనరేందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, కుందూరు వెంకటరెడ్డి, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి ,హౌసింగ్ పీడీ రాజకుమార్, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, చింతల చెంద్రారెడ్డి గౌని రాజా రమేష్ యాదవ్ సుధారాణి, పిల్లి ఆంజనేయులు, ప్రసాద్ నాయక్, ఏపిఎం కళావతి, పాండు నాయక్, వెంపటి శ్రీనివాస్ , సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరూ సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి

## : సీఐ, ఎంఈఓ

**హాలియా ప్రభాతవార్త నవంబర్ 21:** విద్యార్థులు అందరూ సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని మూఢనమ్మకాలను పారదోరాలని హాలియా సీఐ జనార్దన్ గౌడ్, అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తిలు అన్నారు. జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో అనుముల మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను గురువారం హాలియాలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా టాలెంట్ టెస్ట్ పేపర్స్ ను వారు రిలీజ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ సైన్సు వల్ల శాస్త్రయ దృక్పథం, సృజనాత్మకత వంటి శాస్త్రీయ ఆలోచన విధానం అభివృద్ధి చెందుతుంది అన్నారు. మండల సాయి టాలెంట్ టెస్టులో ప్రభుత్వ పాఠశాల ఇంగ్లీష్ మీడియం నుండి జడ్.పి.హెచ్.ఎస్ హాలియా, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల ఇంగ్లీష్ మీడియం నుండి టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జె సి అనుముల, ప్రభుత్వ పాఠశాల తెలుగు మీడియం నుండి



జడ్.పి.హెచ్.ఎస్ హాలియా, ప్రైవేట్ పాఠశాల ఇంగ్లీష్ మీడియం నుంచి టైం పాఠశాలలు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా శాఖ బాధ్యులు కత్తి కోటిరెడ్డి, లింగాల సైదులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 21:** ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం హాలియాలో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముదిరాజుల అభివృద్ధి హక్కులు సాధించడం జాతి అభ్యున్నతి కోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఏర్పాటై పది సంవత్సరాల అయిన సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ పిలుపుమేరకు దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను ప్రభుత్వ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎలకాని వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు పుట్టా దుర్గారావు, నాశపోయిన వెంకటేశ్వర్లు, లింగంపల్లి శ్రీనివాస్, తవ్విట సైదులు, లింగంపల్లి మంగయ్య, లక్ష్మీనారాయణ , ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వృద్ధురాలు మృతి

*కేతేపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల ఇనుపాముల గ్రామానికి చెందిన మాచర్ల లింగమ్మ (70) సంవత్సరాల వృద్ధురాలు మృతిచెందారు. వృద్ధు రాలు తన ఇంటి ముందు ఉన్న నీళ్ళ సంపు వద్ద బట్టలు ఉతుకుతుండగా అట్టి నీళ్ళ సంపు వద్ద ఉన్న విద్యుత్ మోటారు వైరు తగలడం వలన ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించింది. ఇట్టి విషయంలో కేతేపల్లి పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు కాబడినది. గురువారం శవ పంచనామా అనంతరం పార్థివ దేహాన్ని వారి బంధువులకు అప్పగించడం జరిగిందని కేతేపల్లి ఎస్ఐ ఏ. శివతేజ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

*హాలియా, ప్రభాతవార్త,నవంబర్ 21:*

హాలియాలోని లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో అనుముల మండలం పాలెం గ్రామానికి చెందిన కాన్సాని మల్లయ్య యాదవ్ కుమారుడు సతీష్ యాదవ్ వినీల వివాహ మహోత్సవ వేడుకకు నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్లు పొదిల్ల శ్రీనివాస్, సురబి రాంబాబు, దుండిగల్ శ్రీను తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

# ద్విచక్రవాహనం అదుపుతప్పి యువకుడు మృతి

*మర్రిగూడ,21నవంబర్,ప్రభాతవార్త:*



ద్విచక్రవాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురికాగా,ఒక యువకుడు మృతి చెందగా,మరొకరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం మాడుగులపల్లి మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన మృతుడు గ్యార నరసింహ, స్నేహితుడు ఏర్పుల శివతో కలిసి ద్విచక్రవాహనంపై మర్రిగూడకు బంధువుల ఇంటికి వస్తుండగా,మాల్ ,తిరుగండ్లపల్లి గ్రామాల మధ్య గల ఇప్పబండ మూలమలుపువద్ద వాహనం అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యింది.ఈ ఘటనలో గ్యార నరసింహ అక్కడికక్కడే మృతి చెందగా, ఏర్పుల శివకు తీవ్ర గాయాలు అయ్యాయి.మృతుడి తండ్రి గ్యార అంజయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలుశిక్ష,జరిమానా

*చింతపల్లి,21నవంబర్,ప్రభాతవార్త:*



డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి స్పెషల్ జుడీషియన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ జైలు శిక్ష ,జరిమానా విధించినట్లు చింతపల్లి ఎస్ఐ యాదయ్య తెలిపారు.వాహనాల తనిఖీలో భాగంగా చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా, ముదిగొండ గ్రామం ఎర్రభాగ్య తండాకు చెందిన రత్లావత్ రాములు పట్టుబడినట్లు ,అతనిని కోర్టులో హాజరుపరచగా, స్పెషల్ జుడీషియన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పొట్ట చెన్నయ్య సదరు వ్యక్తికి ఒక రోజు జైలు శిక్షతోపాటు 2 వేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు.అదేవిదంగా వాహనాల తనిఖీల్లో భాగంగా పరిమితికి మించి ప్రయాణికులతో(17 మంది కూలీలతో) అతివేగంగా వెళుతున్న ఆటోను పట్టుకుని ఆటో డ్రైవర్ బత్తుల యాదయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించితే ఆటో సీజ్

*నాంపల్లి,21నవంబర్,ప్రభాతవార్త:*



ఆటో యజమానులు పరిమితికి మించి ప్రయాణికులతో ఆటోను నడిపితే ఆటో సీజ్ చేయడం జరుగుతుందని నాంపల్లి ఎస్ఐ హెచ్చరించారు. వాహన తనిఖీల్లో భాగంగా గురువారం ఓవర్‌లోడ్‌తో ఆటోలో పరిమితికి మించి కూలీలతో వెళుతున్న ఆటోలను పట్టుకుని కేసు నమోదు చేసి సీజ్ చేశారు.ఆటో యజమానులు పరిమితికి మించి ఆటోలలో కూలీలను,స్కూల్ పిల్లలను ఎక్కించరాదని ఎస్ఐ అన్నారు.

# ఓటు దేశ చరిత్రనే మారుస్తుంది

కోదాడ నవంబర్ 21 ప్రభాతవార్త




ఓటు అనే రెండు అక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుంది అని తహసిల్దార్ వాజిద్ అలీ పేర్కొన్నారు గురువారం స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఓటర్ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలన్నారు ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం వంటిది అన్నారు ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా తమను పరిపాలించే నాయకులను ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు మంచి నాయకులను ఎన్నుకున్నప్పుడు దేశ చరిత్ర మారిపోతుందన్నారు కేంద్ర ప్రభుత్వం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. కుల, మత,ప్రాంతా, లింగ జాతి భాష అనే భేదాలు లేకుండా దేశంలోనే నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 325 ద్వారా ఓటు హక్కును కల్పిస్తున్నదన్నారు. ఓటును నమోదు చేసుకున్న యువత 18 సంవత్సరాలు నిండిన వారిని ప్రోత్సహిస్తూ ఓటును నమోదు చేసుకునేలా కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ అనిల్ కుమార్,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయ స్థాయి కబడ్డీ పోటీలకు కె ఆర్ ఆర్ విద్యార్థిని ఎంపిక

కోదాడ నవంబర్ 21 ప్రభాతవార్త:




నవంబర్ 29 నుండి డిసెంబర్ 3 వరకు తమిళనాడులోని అలగప్ప యూనివర్సిటీలో జరగనున్న సౌత్ జోనల్ విశ్వవిద్యాలయ స్థాయి కబడ్డీ పోటీలకు స్థానిక కే ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ చందా అప్పారావు గురువారం తెలిపారు ఈనెల 19న నల్లగొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో జరిగిన కబడ్డీ జట్టు ఎంపికల పోటీలో 57 మంది విద్యార్థులు పాల్గొనగా తమ కళాశాలకు చెందిన బిఏ విద్యార్థిని శ్రీజ విజేతగా నిలిచి విశ్వవిద్యాలయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన శ్రీజ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కళాశాల తరుపున అనేక విజయాలు సాధించాలని అన్నారు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఫ్రాన్సిస్, సహాయా చార్యులు సైదిరెడ్డి, డా.ఎన్ నిర్మల కుమారి, లైబ్రేరియన్ యాకూబ్, కబడ్డీ శిక్షణ నిపుణులు తురక రమేష్ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# బహిరంగ సభకు తరలండి

**నడిగూడెం, నవంబర్ 21, ప్రభాతవార్త.** నడిగూడెం మండ్లల కరివిరాల గ్రామం లో సిపిఎం ఆధ్వర్యంలఈనెల 29న సూర్యాపేటలో జరుగు దిశిలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని గురువారంఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 29 తారీకున సూర్యాపేటలో జరిగే భారీ బహిరంగ సభకు గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబం కదిలి రావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అందుతున్నాయని సామాన్య ప్రజానీకం కొనుక్కోలేని పరిస్థితిలో ఉన్నారని, దీనికి తోడు రైతుల చేతులకు వచ్చిన ధాన్యం, పత్తి రేట్లను మధ్యదళలీలు రేటు లేకుండా చేసి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని, మందు కట్టల రేట్లు అమాంతంపెంచేశారని ఈ విధంగా కూడా రైతుల్ని మోసం చేస్తున్నారని అన్నారు.ప్రజలు పోరాటాల్లోకి వచ్చి మన హక్కులను కాపాడుకోవాలని సూర్యాపేటలో జరిగే బహిరంగ సభలో పాల్గొని మీ మద్దతు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులుఎస్కే మస్తాన్, కేశగాని భద్రయ్య, వెంకట్ రెడ్డి,సతీష్ రెడ్డి, అంజయ్య,వీరయ్య,వెంకన్న శ్రీను,ఎస్.రామయ్య, వల్లభి పాల్గొన్నారు.



# వెండి కడియం బహుకరణ

నడిగూడెం, నవంబర్ 21, ప్రభాతవార్త.



నడిగూడెం శిరిడి సాయిబాబా మందిరానికి నడిగూడెం గ్రామానికి చెందిన వందనపు సూర్యప్రకాశరావు భారతమ్మ దంపతులు బాబా వారికి వెండి కడియాన్ని గురువారం రోజు బహూకరించారు మందిర పూజారి రాజశేఖర్ శర్మ ప్రత్యేక పూజలు చేసి వెండి కడియాన్ని బాబాకు అలంకరించారు సేవా సమితి సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో రేపాల పురుషోత్తం ఎం.వి.రమణారావు,మహేష్ కృష్ణమూర్తి ,వెంకటరత్నం ఉషారాణి, ఉష పాల్గొన్నారు.

# మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

నడిగూడెం, నవంబర్ 21, ప్రభాతవార్త.



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గురువారము మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి బి. ఉపేందర్ రావు ఈ టెస్టును ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తూ సృజనాత్మక ఆలోచనల రూపకల్పనకు చెకుముకి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం అభినందనీయం అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎం. శ్రీనివాస్ మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్ లు సైన్స్ పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంపొందిస్తుంది అన్నారు. సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మిరాజ్ ఉద్దీన్, ఉమామహేశ్వరరావు, ఇమాం సాహెబ్, భగీరధి, సునీత, కరుణాకర్, సత్యనారాయణ, రవి, రాంబాబు, వి ఎల్ ఎన్ చారి, శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు. ప్రథమ బహుమతులు నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, రత్నవరం ఉన్నత పాఠశాల, కరివిరాల మోడల్ స్కూల్ విద్యార్థులు, శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ నడిగూడెం విద్యార్థులు గెలుపొందారు. విజేతలకు బహుమతులను అందజేశారు.

# ధాన్యం కొనుగోలులో నిబంధనలు పాటించాలి



నడిగూడెం, నవంబర్ 21, ప్రభాతవార్త.

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్ అన్నారు. గురువారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పలు సూచనలు ఇచ్చారు. 17 తేమ ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు.నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. కొనుగోలు చేసుకున్న ధాన్యాన్ని వెంటనే లోడ్ చేసి తరలించాలన్నారు. రైతులు ప్రభుత్వం అందజేసే బోనస్ ను ఉపయోగించుకోవాలన్నారు. రైతులంతా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండు శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



# పిడిఎస్ బియ్యం పట్టివేత

ఇరువురి పై కేసు నమోదు

**మునగాల నవంబర్ 21 ప్రభాతవార్త** పిడిఎస్ బియ్యం పట్టుకుని ఇరువురి పై కేసు నమోదు చేసిన సంఘటన చేసిన మండల పరిధిలోని నరసింహుల గూడెంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మునగాల మండలం నర్సింహులగూడెం గ్రామం లో శెట్టి వెంకటేశ్వర్లు తండ్రి వీరయ్య గారి ఇంట్లో శిదీళీ బియ్యం అక్రమంగా ప్రభుత్వ బియ్యం ను నిల్వ వుంచుకున్నట్లుగా నమ్మదగిన సమాచారం మేరకు పట్టుబడినట్లు తెలిపారు డిప్యూటీ తహసిల్దార్ (పౌర సరఫరాల విభాగం ) గారు వారి ఇంటిని తనిఖీ చేయగా 1 క్వింటా రెండు గోనె బస్తాలలో శిదీళీ బియ్యం అట్టి బ్బియ్య దేవరం ధనలక్ష్మి మోతె గ్రామంలో కస్తూర్బా స్కూల్ స్పెషల్ ఆఫీసర్ అమ్మినది అని తెలపగా డిప్యూటీ తహసిల్దార్ (పౌర సరఫరాల విభాగం ) ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి వారి ఇరువురిని కోర్టు కి హాజరు పరిచినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# వెంకట్రామపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కీత రమేష్


మునగాల నవంబర్ 21 ప్రభాతవార్త



మునగాల మండల పరిధిలోని వెంకటరామపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కీత రమేష్ ను ఎన్నుకున్నట్లు మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి తెలిపారు.. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడుగా ఎంపికైన కీత రమేష్ మాట్లాడుతూ వెంకట్రామపురం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం నిరంతరం శ్రమిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.నాపై నమ్మకంతో నన్ను అధ్యక్షుడిగా నియామకం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తానన్నారు. మండలంలో కాంగ్రెస్ బలోపేతానికి తన వంతుగా సహకారాన్ని అందించనున్నట్లు చెప్పారు. మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసర్ల కోటేశ్వరరావు మండల అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు మండలం ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు నాయకులు గంగుల హరిబాబు వెంకటరామపురం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు

# సర్వే వివరాలు తప్పులు దొరలకుండా నమోదు చేయాలి

మునగాల నవంబర్ 21 ప్రభాతవార్త



ఇంటింటి సర్వే నమోదులో తప్పులు దొరలకుండా డేటా ఆపరేటర్లు జాగ్రత్త వహించాలని కోదాడఆర్డిఓ సూర్యనారాయణ తెలిపారు. గురువారం తాసిల్దార్ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సర్వే చేసిన వివరాలు కంప్యూటర్ నమోదులో ఎలాంటి తప్పులు ఉన్న చూసుకునే బాధ్యత ఆపరేటర్ల పైనే ఉంది అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసినప్పుడే ఎలాంటి తప్పులు దొర్లకుండా ఉంటాయన్నారు. సర్వే వివరాల్లో పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా లికిత పూర్వకంగా నమోదు చేశారన్నారు. కంప్యూటర్లో డేటా పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఆంజనేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ డిటి సత్యనారాయణ ఆర్ఐ రామారావు ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు

## సాగునీటి పథకాలకు నిధులు మంజూరు చేయాలి

చిట్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త



జిల్లాలోని సాగునీటి పథకాలను శ్రీశైలం సొరంగం, డిండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగిన నిధులు విడుదల చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మేకల లింగయ్య భవన్ లో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశానికి హాజరై మాట్లాడారు. డిసెంబర్ రెండవ తేదీన మిర్యాలగూడలో జరిగే పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, అవిశెట్టి శంకరయ్య, అరూరు శ్రీను, బొబ్బల సుధాకర్ రెడ్డి, ఐతరాజు నర్సింహ, కుమార్, స్వామి, నరేష్, గుడిసె లక్ష్మీనారాయణ, యాదయ్య, లడే రాములు, గణేష్, రాములు తదితరులు ఉన్నారు.

## దేవరకొండలో నిర్వహించే కవాతుకు తరలాలి

డిండి, నవంబర్ 22, ప్రభాతవార్త



డిండి మండలంలోని కామేపల్లి గ్రామంలో నిర్వహించిన సిపిఐ గ్రామ శాఖ సమావేశానికి అధ్యక్షత లక్ష్మయ్య వహించగా సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి మాట్లాడుతూ 26 డిసెంబర్ 1925 ఏర్పడిన నాటినుండి ఈరోజు వరకు పేద ప్రజల పక్షాన రోడ్లపైకి వచ్చి నిత్యం ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని దేవరకొండ నియోజకవర్గం లో డిసెంబర్ 26వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల విజయోత్సవ సంబరాల్లో భాగంగా భారీ కవాతు ఏర్పాటు చేస్తున్నందున కామ్రేడ్స్ అందరు పాల్గొని విజయవంతం చేయాలని మరియు పార్టీ సభ్యత్వం పునరుద్ధరణ అందరూ చేసుకోవాలని వారు అన్నారు ప్రజలు రేషన్ కార్డులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారనీ త్వరగా రేషన్ కార్డుల సైట్ ఓపెన్ చేసి అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, తి.గిగిది జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు,పార్టీ కామ్రేడ్స్ పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థినుల ప్రతిభ



**కట్టంగూరు, నవంబర్ 21 ప్రభాతవార్త** జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాలు2024లో భాగంగా మండల్ లెవెల్ పరీక్ష 21112024 గురువారం రోజున జడ్పీహెచ్ఎస్ కట్టంగూర్ నందు ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరిగింది. ఎం జె పి టి బి సి డబ్ల్యూ ఆర్ ఎస్ గర్ల్స్ చందుపట్ల విద్యార్థులు ఎం.యమున 10వ తరగతి, కె.ప్రహర్షిని 9వ తరగతి, ఎం. శ్రావ్య 8వ తరగతి ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. ఇందుకుగాను కట్టంగూర్ ఎంఈఓ అంబటి అంజయ్య చేతులమీదుగా పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పి.మాధవి అసిస్టెంట్ ప్రిన్సిపల్ డి.లక్ష్మి డిప్యూటీ వార్డెన్ ఎస్.సుజాత సైన్స్ టీచర్ కె.సైదమ్మ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# మానవుని యొక్క విజ్ఞానమే సమాజ వికాసానికి మూలం

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య

నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 21 ప్రశ్నే సమాజ ప్రగతికి తొలిమెట్టు డాక్టర్ చేతరాజు రవి కిరణ్ విద్యార్థులకు సులభ శైలిలో మౌలిక ఆధునిక విజ్ఞాన శాస్త్ర అంశాల్ని పరిచయం చేసేందుకు జన విజ్ఞాన వేదిక చెకుముకి కృషి అభినంద నీయం ఎంఈఓ. మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబురాల లో వక్తల పిలుపు. సామాన్య ప్రజానీకం లో శాస్త్ర ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని ప్రజలు అలవర్చుకునేందుకు కృషి చేస్తున్న సంస్థ జనవిజ్ఞాన వేదిక అని నకిరేకల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య తెలిపారు. విద్యార్థులకు సులభ శైలిలో మౌలిక ఆధునిక విజ్ఞాన శాస్త్ర అంశాల్ని పరిచయం చేసేందుకు జనవిజ్ఞాన వేదిక బాలల సైన్సు మాసపత్రిక విద్యార్థి చెకుముకిని నడుపుతోందని నకిరేకల్ మండల విద్యాధికారి శ్రీ మేక నాగయ్య మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల సందర్భంగా మాట్లాడారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి, పరిశీలనా శక్తిని పెంచడానికి, శాస్త్రీయ దృక్పథం అలవర్చడానికి, సృజనాత్మ కతను పెంపొందించేందుకు వారిలో దాగివున్న అంతర్గత శక్తులను వెలికి తీసేందుకు ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులను ఈ సంబురాల ద్వారా భాగస్వాములను చేస్తు న్నందుకు జెవివి నకిరేకల్ డివిజన్ గౌరవాధ్యక్షులు నకిరేకల్ లోని రివైవ్ హాస్పిటల్ డాక్టర్ చేతరాజు రవికిరణ్ జెవివి కృషిని



అభినందించారు. చెకుముకి పత్రిక నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం లక్షలాదిమంది విద్యార్థులకు చెకుముకి సైన్సు సంబరాలు పేరుతో ప్రతిభాపాటవ పరీక్షల్ని జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తుందని, ఈ సంబరాలను నాలుగు దశల్లో పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి ఆ తదుపరి రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్నా మని జె వి వి రాష్ట్ర కమిటీ సభ్యుడు కనుకుంట్ల విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సైన్స్ ప్రదర్శన ద్వారా పిల్లలకు శాస్త్రీయ దృక్పథ ఆలోచనను కల్పించారు. దీనిలో భాగంగా 21. 11. 2024 గురువారం రోజు మండల స్థాయి సైన్సు సంబరాలను సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రాంగణంలో నిర్వహించి, పాఠశాల స్థాయిలో 8, 9,10 తరగతులలో ప్రథమ స్థానంలో నిలిచిన ముగ్గురు విద్యార్థులను ఒక జట్టుగా చేసి ఆ పాఠశాల తరపున ఒక జట్టుగా మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వ హించడం జరిగింది. ఉత్తమ ప్రతిభను కనబరిచిన . తెలుగు మీడియం విభాగం లో జెడ్ పి హెచ్ ఎస్ నోముల . ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం విభాగం లో జెడ్పిహెచ్ఎస్ తాటికల్లు . ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల విభాగం లో సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల . ప్రైవేట్ పాఠశాల విభాగం లో శాస్త్ర పాఠశా ల ల విద్యార్థులకు సైన్సు సంబరాలకు అతిథులుగా విచ్చేసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బెల్లి యాదయ్య , నకిరేకల్ మండల విద్యాధికారి శ్రీ మేక నాగయ్య , నకిరేకల్ డివిజన్ గౌరవాధ్యక్షులు నకిరేకల్ లోని రివైవ్ హాస్పిటల్ డాక్టర్ చేతరాజు రవి కిరణ్ , సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీ యాదయ్య , జన విజ్ఞాన వేదిక బాధ్యులు తమ ప్రచురణ విభాగంలోని పుస్తకాలను బహు మతులుగా అందజేశారు. పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యాలు ఈ కార్యక్రమానికి సహకరించి విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అలవర్చేట్లుగా ప్రయత్నం చేసినందుకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెవివి నల్లగొండ జిల్లా కార్యదర్శి గంగాధరి భద్రయ్య, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ వంటెపాక నగేష్, జిల్లా కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి కోకిల, మండల కమిటీ ప్రధాన కార్యదర్శి చల్లోజు శ్రీనివాస్, కార్యదర్శులు విజయలక్ష్మి, స్థానిక కళాశాల అధ్యాపకురాలు శ్రీమతి మమత, వివిధ పాఠశాలల నుండి విచ్చేసిన గైడ్ టీచర్లు, విద్యార్థులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్

చింతపల్లి,21నవంబర్,ప్రభాతవార్త:

జన విజ్ఞాన వేదిక చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్ష పత్రాలను చింతపల్లి మండల విద్యాధికారి నీరుడు అంజయ్య ఆవిష్కరించి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈవో అంజయ్య మాట్లాడుతూ సైన్స్ విజ్ఞానం ద్వారా విద్యార్థులు అత్యున్నత స్థానానికి ఎదగాలని ,మూఢ నమ్మకాలను విడనాడాలని అన్నారు.ఈ టెస్ట్లో మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలో, విటినగర్, కురుమేడు,కురంపల్లి, వింజమూరు, గడియగౌరారం తీదేడు,చింతపల్లి, ప్రైవేటు పాఠశాలలు శాంతినికేతన్, మాతృశ్రీ విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.పరీక్ష ఫలితాలు ప్రకటిస్తూ ప్రభుత్వ విభాగంలో జడ్పీహెచ్ఎస్ వీటి నగర్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలవగా,ప్రైవేట్ పాఠశాలల విభాగంలో శాంతినికేతన్ విటి నగర్ విద్యార్థులు మొదటిస్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఆయా పాఠశాలల విద్యార్థులు ఈ నెల 28న జిల్లా స్థాయిలో జరిగే జన విజ్ఞానవేదిక చెకుముకి పరీక్షల్లో పాల్గొంటారని తెలియజేశారు. మండల స్థాయికి ఎంపిక కాబడిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలల విద్యార్థులకు అభినందనలు తెలిపారు.మండల స్థాయిలో పాల్గొన్న విద్యార్థులకు అప్రిషియేట్ సర్టిఫికెట్స్ అందజేశారు.చెకుముకి పరీక్షలకు ఆతిథ్యమిచ్చిన



జెడ్పీహెచ్ఎస్ చింతపల్లి ప్రధానోపాధ్యాయులకు పాఠశాల సిబ్బందికి ,వివిధ పాఠశాలలనుండి విచ్చేసిన ఉపాధ్యాయులకు జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ నల్ల నర్సింహ ధన్య వాదాలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో చింతపల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్.లక్ష్మి, జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ నల్ల నర్సింహ, సుందరయ్య, కృష్ణారెడ్డి, అనంతరెడ్డి, కిషన్‌లాల్, యాదగిరి, నారాయణ,ఆనంద్‌బాబు, వేణు, ఉషారాణి, చందులాల్, అమీర్‌అలీ, సైదులు, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

## కేతేపల్లిలో ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

కేతేపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త:

కేతేపల్లి మండలంలో మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా మత్స్యకారుల సొసైటీ సంఘం కేతేపల్లి గ్రామం కేతేపల్లి మండలం సొసైటీ అధ్యక్షులు అమరోజు సైదులు జెండా ఎగరవేయడం జరిగింది. సొసైటీ అధ్యక్షులు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం కావాలని సొసైటీ సంఘం తరపున మాట్లాడటం జరిగింది. జెండా ఆవిష్కరణ సందర్భంగా ఉపాధ్యక్షులు జిలకర సైదులు కార్యదర్శి బోనగిరి నాగరాజు డైరక్టర్లు రాంబాబు వేణు యాదగిరి రమేష్ సతీష్, శివ, స్వామి, మరియు కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాలు

కేతేపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త:



టిజిఎంఎస్ కొర్లపాహడ్ కేతేపల్లిలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగే చెకుముకి మండల స్థాయిలో పరీక్ష నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రాజేంద్రప్రసాద్ మరియు ఇంచార్జి ప్రిన్సిపాల్ మాధవి ప్రోగ్రామ్ ఇంచార్జి స్వామి, వివిధ పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మండల విద్యాధికారి మాట్లాడుతూ సైన్స్ పట్ల పిల్లలు అవగాహనతో ఉండాలని మూఢ నమ్మకాలు నమ్మవద్దని, నిజనిర్ధానం లేకుండా ఇది నమ్మొద్దని పిల్లలు ఉద్దేశించి మాట్లాడారు.

## సంఘంలో చేరని మహిళలకు సభ్యత్వ ఆహ్వానం

...గ్రామ సంఘాలలో ఈ నెల 30వ తేదీవరకు ప్రత్యేక సమావేశం

..ఏపిఎం దాసరి మైసేశ్వర్‌రావు

**మునుగోడు,21నవంబర్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామంలో స్వయం సహాయక సంఘాలలో అర్హత కలిగి ఉండి సంఘంలో చేరని మహిళలను గుర్తించి గురువారం గ్రామ సంఘం ఆధ్వర్యంలో వారికి సభ్యత్వం ఇచ్చి బొట్టుపెట్టి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ దాసరి మైసేశ్వర్‌రావు మాట్లాడుతూ ఇందిర మహిళా శక్తి ఆధ్వర్యంలో తెలంగాణ సంబరాల్లో భాగంగా గ్రామ సంఘాలలో ఈనెల 30వ తేదీవరకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలపారు కొత్తగా సంఘంలో చేరినవారికి సంఘంయొక్క కట్టుబాట్లు,పొదుపు వాటాదనం,పుస్తక నిర్వహణపై అవగాహన కల్పిస్తామన్నారు. సంఘంలో చేరడంవల్ల బ్యాంకు లింకేజి,శ్రీనిధి



ద్వారా సభ్యులకు లోన్‌లు ఇప్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు.60 సంవత్సరాల లోపు ఉన్న సంఘం సభ్యులు మరణిస్తే బీమా పాలసీలు వర్తిస్తుందని అన్నారు. ఇవేకాకుండా సంఘాలకు పెరటి కోళ్ల పెంపకం,మదర్ యూనిట్,ఎంటర్‌ప్రైజెస్ డైరీల ద్వారా అర్హత కలగిన సభ్యులకు వివిద లోన్‌ల ద్వారా మహిళలు ఆర్థికంగా పురోగతి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సిసి శంకర్,విఓఏలు రామ సహాయం లలితారెడ్డి,మేకల సునీతరెడ్డి, విఓ అధ్యక్షురాలు అనంత సంతోష,ఏరుకొండ స్వాతి,సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులు ప్రారంభం

*చండూరు/గట్టుప్పల,21నవంబర్,ప్రభాతవార్త:*



గట్టుప్పల మండల కేంద్రంలో మునుగోడు అభివృద్ధి ప్రధాత శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగింది.గురువారం గట్టుప్పల మండల కేంద్రంలో పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా పలువురు మాటా ్లడుతూ మునుగోడు ఎమ్మెల్యే నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ సమస్యల పరిష్కారానికి 57 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందని,ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే కూడా విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపలేదని అన్నారు. ప్రతి గ్రామంలో విద్యుత్ సమస్యలేకుండా చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా గత దశాబ్ద కాలంగా ఉన్న సమస్యలు పరిష్కారం కొరకు 57 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం,గ్రామ అధ్యక్షుడు సామల యాదయ్య,కంచుకట్ల సంపత్ కుమార్, నామని బుచ్చయ్య, మోదుగ నాగిరెడ్డి,పగిళ్ల శంకరయ్య, మాదగాని ఆంజనేయులు,చెరుపల్లి ఆంజనేయులు,మహ్మద్ అబ్బాస్, మొహమ్మద్ నయీామ్, పెదగాని రాఘవేంద్ర,సత్తిరెడ్డి,రాములు,గోపాల్,పాల్గొన్నారు.

## చెకుముకి టాలెంట్ టెస్టులో మండల మొదటి స్థానం సాధించిన

...గాంధీజీ విద్యార్థులు


**చండూరు,21నవంబర్,ప్రభాతవార్త:** జన విజ్ఞానవేదిక తెలంగాణ ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు -2024 కార్యక్రమంలో భాగంగా బాలబాలికల విద్య,విజ్ఞానం,వికాసం కోసం నిర్వహించే మండల స్థాయి టాలెంట్ పోటీ పరీక్షలు గురువారం నిర్వ హించారు.ఈ పరీక్షల్లో చండూరు మండలంలోని అన్ని పాఠశాలలు పాల్గొనగా, గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన 10వ తరగతి చదువుతున్న పందిరి శివప్రియ ,శిరంశెట్టి అక్షర 9వ తరగతి,ఎం.ఇందు 8వ తరగతి విజయదుంధుబి మ్రోగించి మండల మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. విజేతలను ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అభినందించి జ్ఞాపికలను



అందజేశారు. ఈ నెల 28వ తేదీన జిల్లా కేంద్రం నల్లగొండలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించి రాష్ట్ర స్థాయిలో గాంధీజీ పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్య నారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయకుమారి, యాదగిరి, విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రసవేత్తలుగా ఎదగాలి

*తిరుమలగిరి(సాగర్),21నవంబర్,ప్రభాతవార్త:*



విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకుని శాస్త్రవేత్తలుగా ఎదగాలని స్థానిక ఎస్ఐ వీరశేఖర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జన విజ్ఞాన వేదిక మండల స్థాయి చెకుముకి పోటీలను మండల విద్యాధికారి శ్రీనివాస్‌తో కలిసి ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంతోకూడా మంత్ర తంత్రాలను నమ్ముతూ బాణామతి, చేతబడుల పట్ల ఆకర్షితులవతున్నారని, అటువంటివి ఏవీ ఉండవని ,అవన్నీ నిరాధారమని అన్నారు.ప్రతి విద్యార్థి సత్రవర్తనతో చదువుతూ లక్ష్యం వైపు పయనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.శ్రీనివాస్, చెకుముకి కన్వీనర్ వంగూరి శ్రీనివాస్,జన విజ్ఞాన వేదిక జిల్లా పూర్వ కార్యదర్శి అమరయ్య, జార్జ్,వినయ్‌కుమార్, భానునాయక్,కసూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి కవిత, రాజశేఖర్‌రెడ్డి,మల్లయ్య,విజయ్‌కుమార్, వివిద పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందించారు.

## మత్స్యకార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**కట్టంగూరు, నవంబర్ 21 ప్రభాతవార్త** దేశవ్యాప్త మత్సకారులు, మత్స్య కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి మురారి మోహన్ డిమాండ్ చేశారు.మండలంలోని ఈదులూరు లో గురువారం నాడు తెలంగాణ మత్స శాఖ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. మత్స్య సంపద చేపలు, రొయ్యల ఉత్పత్తులు, ఎగుమతుల ద్వారా దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఆదాయంగా వస్తున్నదని మత్సవృత్తే జీవనాధారంగా ఉన్న మైదాన ప్రాంత మత్యకారులు, సముద్రతీర ప్రాంత మత్స్యకారులు, చేపల మార్కెట్లలో హెల్సేల్, రీటెయిల్ వ్యాపారం చేసేవాళ్లు చేపల ఎగుమతులు, దిగుమతులు, డ్రెస్సింగ్ అండ్ ప్రాసెసింగ్ చేసే మత్యకారులు మరియు ఇతర అనుబంధ వలల తయారీ, బోట్ల తయారీ, ఐస్ ప్యాకింగ్ అనుబంధ వృత్తులపై ఆధారపడి కోట్లాది మత్యకారులు సరైన ఆర్థిక అభివృద్ధి లేక పేదరికంతో అనేక ఇబ్బంధులు పడుతూ తమ కుటుంబాలు గడుపుతున్నారు.మత్యకారులకు రూ. 10 లక్షలతో ప్రత్యేక గృహ వసతి పథకం అందించాలి అని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో మత్స్య సొసైటీల జిల్లా డైరెక్టర్ తవిడబోయిన అజయ్ కుమార్, గుడిసె రమేష్, తవిటి నాగార్జున, నార్ల యాదయ్య, నార్ల సత్యనారాయణ, తవిడ బోయిన తిరుమలేష్, నీలం శివకృష్ణ,తవిడబోయిన నాగేష్,పొన్నీబోయిన రామకృష్ణ,నార్ల వీరభద్రం పాల్గొన్నారు.



## ఉచిత చేపపిల్లల పంపిణి

*తిరుమలగిరి(సాగర్),21నవంబర్,ప్రభాతవార్త:*



మండలంలోని తిరుమలగిరి, చిల్కాపురం ,అల్వాల ,రాజవరం, చింతల పాలెం గ్రామాలలోని పెద్ద చిన్న చెరువులలో తెలంగాణ ప్రభుత్వం అందించిన ఉచిత చేపపిల్లలను గురువారం నల్లగొండ జిల్ల మత్స్యశాఖ అధికారులు పంపిణి చేశారు. ఈ మేరకు ఆయా చెరువులలో మత్స్య సహకార సంఘం చైర్మన్‌ల ఆధ్వర్యంలో చేపపిల్లలను చెరువులో వదిలారు. ఈ కార్యక్రమంలో ఎప్టివో వారయ్య, తిరుమలగి మాజి సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ కిషోర్,తిరుమలగిరి పెద్ద చెరువు చైర్మన్ పిట్టల కృష్ణ,కటికర్ల మల్లయ్య,చిల్కాపురం చైర్మన్ చింతకాయల శ్రీను,రాజవరం చైర్మన్ చెన్నబోయిఇన నాగేష్,అల్వాల చైర్మన్ లింగంపల్లి మారయ్య,పిడిగంయల్లోజి,నీరుటి తిరుమలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పగడాల సైదులు యాదవ్

*తిరుమలగిరి(సాగర్),21నవంబర్,ప్రభాతవార్త:*



అన్నా అనగానే నేనున్నానంటూ ఆపద సమయంలో అందరికీ అండగా ఉంటూ సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు పగడాల సైదులు యాదవ్.స్వచ్ఛమైన మనసుతో అందరిపట్ల అనురాగంతో ఆపదలో అనేక రకాల ఇబ్బందుల్లో ఉన్న సమాజంలోని ప్రతి ఒక్కరికీ సహాయ సహకారాలు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో మరోమారు మానవత్వం చాటుకున్నారు సైదులు యాదవ్. తిరుమలగిరికి చెందిన ముత్తయ్య యాక్సిడెంట్‌కు గురికాగా, విషయం తెలవగానే నేనున్నా నంటూ భరోసాగా అతనికి వైద్య ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలు, అదేవిదంగా మెడిసిన్‌కు,కుటుంబ ఖర్చుల నిమిత్తం 5 వేల రూపాయలు మొత్తం 15 వేల రూపాయలను అందిజేశారు.గురువార బాధితుడు ముత్తయ్య వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి చికిత్స అనంతరం తన సొంత కారులో ముత్తయ్యను వారి స్వగ్రామంలో ఇంటివద్దకు చేర్చారు.

## బంకాపురం లో ఉచిత కోశ శిబిరం

*నిడమానూరునవంబర్ 21ప్రభాత వార్త*

నిడమానూరు మండలం బంకాపురం గ్రామంలో గురువారం పశు వైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. ఎదకురాని బర్రెలు ఆవుల సూడి చేసి చికిత్స ద్వారా గర్భ నిర్ధారణ ద్వారా నివారణ చేసి ఎదకు వచ్చే విధంగా కృత్రిమ చికిత్స ద్వారా చేసి సుమారు 60 గేదెలకు చికిత్స చేసినట్లు దూడలకు నట్టల మందు ప్రదర్శన చేసి రైతులను ప్రోత్సహించినట్లు ఎడిషనల్ డైరెక్టర్ జూలకంటి వెంకటరెడ్డితెలిపారు ఈ కార్యక్రమంలో సి ఎస్ సి సి డాక్టర్ రాజశేఖర్ వి ఎస్ డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ నవ పాల్ రెడ్డి, హాలియా సీనియర్ గోపాలమిత్ర, సూపర్వైజర్ బాల రాజు యాదవ్, బిక్షం, కొప్పెరు నాగయ్య,ముదిరాజ్, కారంపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోరి నిర్మాణ పనులను ఆపాలి

**నార్కట్‌పల్లి,నవంబర్ 21 ప్రభాతవార్త**

ప్రమాదాలకు కారణంగా మారుతున్న డ్రైనేజి నిర్మాణపనులను వెంటనే ఆపాలని నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి సభ్యులు డిమాండ్ చేశారు. డ్రైనేజి నిర్మాణ పనులలో భాగంగా పట్టణ కేంద్రంలోని మసీదు వెనుక భాగంలో మాండ్ర గ్రామానికి వెళ్ళే దారిలో ప్రతిపాదిత డ్రైనేజి నిర్మాణ పనులలో భాగంగా ప్రణాళికకు విరుద్ధంగా దాదాపు 6 ఫీట్ల దూరంగా నిర్మిస్తున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ స్థలాన్ని అడ్డగోలుగా ఆక్రమిస్తూ ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్న నిర్మాణ పనులను వెంటనే ఆపి ముందు నిర్ణయించిన ప్రకారమే డ్రైనేజిని నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. చిన్న రోడ్డు అయినప్పటికి అటు మాండ్ర, చౌటబావి తదితర గ్రామాలకు వెళ్ళే వాహనాలతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన స్కూల్ బస్సులు కూడా ఇదే మార్గంలో వెళ్ళవలసి ఉన్నందున ఈ మార్గంలో రోడ్డును ఆక్రమించి చేస్తున్న నిర్మాణాల కారణంగా మారుతుందని వాహనాలు మళ్ళడానికి ఇబ్బంది కలగడంతో పాటు గతంలో పలుమార్లు లారీలు మోరీలో దిగబడిన సందర్భాలు లేకపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పూర్వం మోరీ ఉన్న స్థలంలోనే నూతన మోరి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మించిన సెప్టిక్ ట్యాంకులను తొలగించి మోరీ నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఓట్ల రాజకీయాలతో ఒక వర్గానికి కొమ్ముకాస్తూ ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నటికీ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్న రాజకీయ నాయకులు ఆత్మ



విమర్శ చేసుకోవాలన్నారు. పాతమోరీ స్థానంలోనే కొత్త మోరీ నిర్మాణం చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చెప్పినప్పటికీ ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరమని అన్నారు. ప్రభుత్వాధికారులు వెంటనే నివారణ చర్యలు చేపట్టాలంటూ పంచాయితీ కార్యదర్శికి, స్థానిక ఎంపిడిఓకి వినతి పత్రాన్ని అందజేశాసి కోరారు. అధికారులు తక్షణమే స్పందించకుంటే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. మరో గ్రామాలకు వెళ్ళే ఈ మార్గంలో అక్రమ నిర్మాణ పనుల కారణంగా సాయంత్రం స్కూల్ నుండి వచ్చే స్కూల్ బస్ టర్నింగ్‌లో మళ్ళడానికి స్థలం లేక తృటిలో ప్రమాదం తప్పిందని , కాబట్టి వెంటనే ఎక్కువ కటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి పరిరక్షణ సమితి నాయకులు మేడబోయిన శ్రీనివాస్, నోముల నాగరాజు, కన్నెబోయిన నరసింహ, నడింపల్లి శ్రవణ్, మునుకుంట్ల గణేష్, పాలకూరి రమేష్, వడ్డెగోని రామలింగం, అనంతుల నాగరాజు, ఉండ్రాతి అంజి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదు

**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 21**



చిరుమర్తి లింగయ్య చిత్తుచిత్తుగా ఓడిపోయి మతిభ్రమించి నోటికి ఇష్టం వచ్చినట్టుగా కాంగ్రెస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని ఇలాంటి తప్పుడు వ్యాఖ్యలు మరోసారి చేస్తే ఊరుకోమని నకిరేకల్ కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు, 10 సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ చేయని అభివృద్ధి ఒక్క సంవత్సరంలోనే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ చేసి చూపించామని చిరుమర్తి లింగయ్య కు కండ్లు ఉంటే తెరిచి చూసుకోవాలని వారు కోరారు, బూతులు మాట్లాడేది మీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమే మేము కాదు, ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నకిరేకంటి ఏసు పాదం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న, పన్నాల రాఘవరెడ్డి కౌన్సిలర్లు బీక్షం రెడ్డి, బానోతు వెంకన్న, పోతుల రవీందర్, రాచకొండ సునీల్ మాజీ ఎంపీటీసీ ఎడ్ల ప్రవీణ్ కాంగ్రెస్ నాయకులు బ్రహ్మదేవర రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

-రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి



**నార్కట్‌పల్లి,నవంబర్ 21 ప్రభాతవార్త** ప్రజల పక్షాన నిరంతరం పోరాడే కమ్యూనిస్టులు లేకపోయిఉంటే పాలక పక్షాలు తమ ఇష్టానుసారంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన కొనసాగిస్తాయని, ప్రజా వ్యతిరేక విధానాలను నికరంగా నిలబడి పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో సిపిఐ పార్టీ నాయకులు మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ఆధ్యక్షతన నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 2,3,4 తేదీలలో మిర్యాలగూడలో నిర్వహించనున్న సిపిఎం 21వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 2వ తేదీన జరుగు బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి రావాలని ఆయన కోరారు. అభివృద్ధి ఎజెండాను పక్కకు పెట్టి పెట్టుబడిదారులు దోపిడీదారులకు అనుకూలమైన విధానాలు తీసుకుని దేశాన్ని దివాలా తీస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమం చేపడుతున్నామని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు పత్తి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, మండల కమిటి సభ్యులు కల్లూరి యాదగిరి. కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, కల్లూరి కంఠం, నన్నేసాబ్, కట్ట రామచంద్రం, సోమనబోయిన సైదులు, బొల్లెద్దు సైదులు, ముప్పిడి సత్యంపాల్గొన్నారు.

# చిట్యాలలో చెకుముకి సైన్స్ సంబరాలు



**చిట్యాల, నవంబర్ 21, ప్రభాతవార్త** స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ లో గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాల కార్య క్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిట్యాల ఎంఈఓ పానుగోతు సైదానాయక్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కల్పించుకుని పరిశోధనాత్మక దిశలో అనేక కొత్త ఆవిష్కరణలను ఆవిష్క రించాలన్నారు. మూడనమ్మకాలను ప్రజల్లో తొలగించేందుకుగాను జనవిజ్ఞాన వేదిక విశేష కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. జన విజ్ఞాన వేదిక చిట్యాల మండల కన్వీనర్ దాసరి శ్రీరాములు ఆధ్యక్షతన నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థి విజేతలకు బహుమతులను ఎంఈఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా మాజీ కార్యవర్గ సభ్యుడు కుకుడాల గోవర్ధన్, హెచ్ఎంలు గోగికార్ మాధవి, గుత్తా రామ్మోహన్, పెద్ద నరేందర్, నరేం గట్టు అలెగ్జాండర్, ఉపాధ్యా యులు పెరుమాళ్ళ ఆనంద్, మదుమతి, శైలజ, నాగయ్య, సైదులు, నర్సింహ్మ, మెహినుద్దీన్, లింగయ్య, రాజు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

**చిట్యాల రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను రాష్ట్ర టాస్క్ ఫోర్స్ బృందం గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులు, రిపోర్టులు, ఔషధాలు, ఐఎల్ఆర్ లో నిల్వ ఉన్న టీకాలను పరిశీలించారు. ఆస్పత్రిలో నిల్వ ఉన్న మందులకు సంబంధించి ఆన్లైన్లో నమోదైన వివరాలతో సరి పోల్చారు. అంతేకాకుండా ఇమ్యునైజేషన్ లో తీసుకోవల్సిన జాగ్రత్తలను వారు వైద్య సిబ్బందికి వివరించారు. ఆసుపత్రి వైద్య సిబ్బంది పనితీరును పీహెచ్సీ వైద్యాధికారి ఉబ్బు నర్సింహ్మను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది విధుల నిర్వహణ పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఏ. రాజేషం, నల్లగొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ స్వాతి, డ్రగ్ ఇన్స్పెక్టర్ పి.సంపత్ కుమార్, హెచ్ఈవో జి.శ్రీనివాస్, ఆరోగ్య కేంద్రం ఫార్మసీ సూపర్వైజర్ రాజిరెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్, ఫార్మాసిస్ట్ హేమవరలక్ష్మీ, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతి, స్టాఫ్ నర్స్ ప్రసన్న, శ్యామల, లక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

# మండలి చైర్మన్ గుత్తా వివరాలు సేకరించిన ఎన్యుమరేటర్

**చిట్యాల రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా గురువారం చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తన నివాసంలో తమ కుటుంబ సమాచారాన్ని ఎంపీడీవో ఎస్పీ. జయలక్ష్మి, తహశీల్దారు కృష్ణనాయక్ ల ఆధ్వర్యంలో ఎన్యుమరేటర్ వద్ద నమోదు చేయించారు. సంబంధిత పత్రాలపై ఆయన సంతకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు, బీసీ కుల గణన నిమిత్తమే ఈ సర్వే జరుగుతోందని స్పష్టంచేశారు. వివరాలను ఎలాంటి తప్పుల్లేకుండా ఎన్యుమరేటర్లు నమోదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ జానీపరీఫ్, ఎన్యుమరేటర్ బొప్పని యాదయ్య, మదర్ డెయిరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, వనమా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన దైద రవీందర్

**కేతేపల్లి, నవంబర్ 21, ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలం గుడివాడ గ్రామం కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ఎంపిటిసి గాజుల ప్రభాకర్ వివాహ మహోత్స వానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# పరుగు పందెం పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 21*

మహిళా శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రీడా పోటీలను స్థానిక మేకల అభినవ స్టేడియం నందు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సువాస్ సెల్వాయి జీవితం వికలాంగులకు ఆదర్శ మని అతడు టోక్యోలో జరిగిన పారా ఒలంపిక్స్ లో రెండుసార్లు మెడల్ సాధించి దేశానికి వన్నె తెచ్చారని కలెక్టర్ అన్నారు అంగవైకల్యం అనేది ఎవరికి అడ్డు కాదని ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి వైకల్యం అడ్డు రాదని ఆమె అన్నారు ఈరోజు రేపు జూనియర్ మరియు సీనియర్ దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఈ నెల 25 నవంబర్ నుండి జరిగే రాష్ట్రస్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు జిల్లా స్థాయిలో జూనియర్ మరియు సీనియర్ దివ్యాంగులకు క్యారం చెస్ షాట్ పుట్ వీల్ చైర్ పరుగు పందెం పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కలెక్టర్ స్వయంగా చెస్ గేమ్ లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో ఉత్సాహాన్ని నింపడం జరిగింది దివ్యాంగుల పరుగు పందెం పోటీలను జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించడం జరిగింది దివ్యాంగ క్రీడా పోటీలలో సోదర సోదరీమణులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ఇందులో దివ్యాంగులు ప్రభుత్వ శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు భాగస్వామ్యంతో నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి.కృష్ణవేణి జిల్లా యువజన క్రీడ అధికారి విష్ణుమూర్తి స్కూల్ గేమ్ ఫెడరేషన్ విమల సిడిపిఓలు నిర్మల, లావణ్య కుమారి,హరిత ఫిజికల్ డైరెక్టర్స్ సఖీ స్టాఫ్ సునీత, నాగమణి,।దిశిలీ సిబ్బంది గణేష్ కార్యాలయ సిబ్బంది వెంకట్ రెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.




## సిపిఎం 21వ నల్లగొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య



**కొండమల్లేపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సిపిఐ(ఎం) నల్గొండ జిల్లా 21వ మహాసభలు డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో జరగనున్నాయని ఆ మహాసభల జయప్రదానికి ప్రజలందరూ సహకరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య పిలుపునిచ్చారు. గురువారం రోజున సిపిఎం మల్లెపల్లి మండల మూడో మహాసభ మండల కేంద్రంలో జరిగింది మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 2న భారీ బహిరంగ సభ ఎర్ర చొక్కాలు చీరలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని 3,4 తేదీల్లో జరిగే మహాసభల్లో జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమం రూపొందిస్తామని అన్నారు.మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్ డిఏ నాయకత్వంలోని మోడీ సర్కార్ ప్రైవేటీకరణ మతోన్మాద విధానాల్ని మరింత ముందుకు తీసుకుపోతుందని విమర్శించారు. అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. అనేక వాగ్దానాలు చేసే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించి మాటలతో కాలయాపన చేస్తుందని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన పోరాట కార్యాచరణను ఈ మహాసభల్లో రూపొందిస్తామని తెలియజేశారుఈ మహాసభల్లో ..సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మండల కార్యదర్శి రమావతు లక్ష్మణ్ నాయక్ నాయకులు సుజాత .శ్రీనివాసు. సత్యనారాయణ చారి .వెంకటయ్య. యాదగిరి, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డిఈవో భిక్షపతి రాసలీలలు



### రెండిళ్ల పూజారి అవతారమెత్తిన భిక్షపతి
### ప్రియురాలితో ఉండగా డీఈవో భిక్షపతిని రెడ్ హ్యాండెడ్ పట్టుకున్న బార్య
### బార్య ఉండగానే మరో మహిళతో వివాహేతర సంబంధం

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

అతనో విద్యాశాఖ అధికారి.. క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాల్సిన విద్యా శాఖకు ఈ జిల్లా విద్యాశాఖ అధికారి చేసిన ఘనకార్యం చూసి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను పరిశీలిస్తే సుదీర్ఘ కాలంగా నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి పనిచేస్తున్న బొల్లం బిక్షపతి వ్యవహారం తీవ్ర దుమారం రేపుతుంది. విద్యాశాఖకే మాయని మచ్చలా మారింది. నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి పనిచేస్తున్న బొల్లం బిక్షపతి తాను వివాహమాడిన మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే మరో మహిళతో సహజీవనం చేస్తుండగా మొదటి భార్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న , సంఘటన తీవ్రతుమారం రేపుతుంది. గురువారం డీఈఓ బిక్షపతి నివాసం ఉంటున్న ఇంటి దగ్గరికి మొదటి భార్య కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి నిలదీసింది. దీంతో ఈ వివాదం పోలీస్ స్టేషన్ దాకా చేరింది . ఈ సందర్భంగా డిఇఓ బిక్షపతి మొదటి భార్య మాట్లాడుతూ తనను మానసికంగా తీవ్రంగా వేధించాడని ఆరోపించింది. పెళ్లయిన నాటి నుంచి ఇప్పటివరకు కేసుని వేసి మానసిక క్షోభకు గురి చేశాడని ఆవేదన వ్యక్తం చేసింది తనకు విరాకులు. ఇవ్వకుండానే మరో మహిళతో కాపురం చేస్తున్నాడని ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారని ఇది నిలదీస్తే తనను చంపుతానని బెదిరించాడని ఆరోపించింది. ఇప్పటికైనా అతని నుంచి తనకు రక్షణ కల్పించాలని న్యాయం చేయాలని ఈ సందర్భంగా పోలీసులకు విజ్ఞప్తి చేసింది . కాగా విద్యాబుద్ధులు నేర్పాల్సిన విద్యా శాఖలో ఉంటూ ఇలాంటి నీచపు పనులు చేస్తున్న విద్యాశాఖ అధికారి తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి ఇతను ఇతనిపై పలు ఆరోపణలు ఉన్నప్పటికీ తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి జిల్లాలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్నాడని ఎంతోమంది మహిళా ఉపాధ్యాయులను కూడా వేధించాడని ఆరోపణలు ఫిర్యాదులు వెల్లువ ఎత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు దీనిపై స్పందించి తనిపై చర్యలు తీసుకొని విద్యాశాఖను కాపాడాలని పలువురు మేధావులు కోరుచున్నారు.

## టీఎస్ యుటిఎఫ్ మండల కార్యవర్గ ఎన్నిక

*పెద్ద అడిశర్లపల్లి 21నవంబర్ ప్రభాతవార్త:*









టీఎస్ యుటిఎఫ్ పీఏ పల్లి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎంపీపీఎస్ అక్కంపల్లి లో జరిగిన మండల మహాసభలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పి జీవన్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా ఎం సురేష్ ఎన్నికైనారు. గుడిపల్లి మండల శాఖ అధ్యక్షులుగా సిహెచ్ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా బి.జైపాల్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి ఎన్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ కోసం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం యుటిఎఫ్ నిరంతరం పాటుపడుతుందని ఆయన అన్నారు,24వ తేదీన నార్కట్ పల్లిలో జరిగే యుటిఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి ఏ .చిన్న వెంకన్న, ఎంఈవోలు ఏ వెంకటయ్య ,ఎస్. శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్లు కేటాయింపులో దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలి



**పెద్ద అడిశర్లపల్లి 21 నవంబర్ ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపులు దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక విజయ్ కుమార్ అన్నారు, గురువారం నాడు మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద కేవీపీఎస్ మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఇంధిరమ్మ కమిటీలో దళితులకు ప్రాధ్యానిత ఇవ్వాలి ,దళితవాడలో సీసీ రోడ్లు అభివృద్ధి ని తక్షణమే అమలు పరచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, దళిత బంధు అంబేద్కర్ అభయహస్తం అమలు చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలి ఆరు గ్యారంటీల పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ నేటికీ ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా ప్రజల పైన దృష్టి పెట్టి దళితుల ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.లేనియెడల ప్రజలందరితో కలిసి కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన ఈ సమావేశంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు మండల రాజశేఖర్, కొలుకులపల్లి వెంకటయ్య ,అంతటి శ్రీనయ్య మారుపాక కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు,

## టి జి జెన్కో బిసి సంఘం ఉద్యోగుల ఆధ్వర్యంలో గురువారం కార్తీక వనభోజనాలు

*ప్రభాతవార్త నాగార్జునసాగర్*



నంబర్ 21హిల్ కాలనీలోని డౌన్ పార్క్ ముత్యాలమ్మ దేవాలయం ఆవరణలో సెక్రెటరీ ఏడివి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కులాలు,సంఘాలలో సమైక్యత చాటడానికి కార్తీక మాస వనభోజనాలు చక్కగా తోడ్పడుతాయని టి జి జెన్కో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ ఏరుసూరి రాము పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ డేరంగుల శిరీష,అధ్యక్షులు తుమ్మల వెంకటరమణ,, త్రినాధ్,సత్యనారాయణ,జి వెంకటయ్య,కె ఎల్ ఎన్ చారి,పి సత్యనారాయణ,తంగేళ్ల శ్రీనివాస్,శివ,శివకుమార్,రాజేష్, జి అనురాధ,ఎం సంగీత,జి స్రవంతి, భాగ్యలక్ష్మి, లత,తదితరులు హాజరయ్యారు

# కాంగ్రెస్ పార్టీలో మూడు ముక్కలాట.

### అయోమయంలో కార్యకర్తలు.
### పార్టీలో పట్టు బిగించి
### తన ముద్ర వేసుకుంటున్న ఎమ్మెల్యే సామెల్

మోత్కూర్ నవంబర్ 22 (ప్రభాతవార్త).

మోత్కూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మూడు గ్రూపులుగా ఎమ్మెల్యే మందుల సామెల్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాజీ మంత్రి దామోదర్ రెడ్డి వర్గీయులుగా ఏర్పడి ఎవరికి వారు కార్యక్రమాలు కొనసాగిస్తుండడంతో కాంగ్రెస్ కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు సింగిల్ విండో చైర్మన్ వర్సెస్ మండల పార్టీ అధ్యక్షులు మధ్య గెస్ట్ హౌస్ లో ఒకరికొకరు దూషించుకొని పార్టీలో మొదటి నుండి పనిచేసిన వారికి స్థానం కల్పించకుండా కొత్తవారికి ప్రాధాన్యతిస్తున్నారని మండల పార్టీ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ కార్యకర్తలు దగ్గర వాపోయారు అక్కడే ఉన్న పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు కలగజేసుకొని పార్టీలో ఉంటూ పార్టీకి వెన్నుపోటు పొడుస్తూ టిఆర్ఎస్ కు సహకరించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు దీనితో మాజీ మంత్రి దామోదర్ రెడ్డి అనుచరునిగా ఉన్న మండల పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ పిఎసిఎస్ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ రాష్ట్ర ఆయిల్ ఫీడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి తనయుడు కంచర్ల అశోక్ రెడ్డిని తొలగించి బి ఆర్ఎస్ నుంచి వచ్చిన పేలపూడి వెంకటేశ్వర్లను కాంగ్రెస్లో చేర్చుకొని పిఎసిఎస్ చైర్మన్ చేశారు దీనితో రెండు గ్రూపుల మధ్య తగాదాకు ఆజ్యం పోసినట్లయింది దాచారం సింగిల్ విండో డైరెక్టర్ ను మధ్యపెట్టి పేలపూడి వెంకటేశ్వర్లు చైర్మన్ కాకుండా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రయత్నించాడని ఈ విషయం బయటపడడంతో ఎమ్మెల్యే మందుల సామెల్ ఎవరిని నమ్మకుండా తనకంటూ ఒక వర్గాన్ని గ్రూపును బలంగా తయారు చేసుకుంటున్నారు మోత్కూర్ మున్సిపాలిటీ చైర్మన్ పై అవిశ్వాసం పెట్టి తన అనుకున్న వారిని మున్సిపల్ చైర్మన్ చేయడంలో ఎమ్మెల్యే సఫలీకృతమై బి ఆర్ఎస్ ను దెబ్బ తీశారు మోత్కూర్ మున్సిపాలిటీలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రధాన అనుచరునిగా కొనసాగుతున్న మాజీ అధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ నాయకులు మోత్కూర్ పై పట్టు సాధించకుండా ఎమ్మెల్యే వర్గీయులు అడ్డుపడుతుండడంతో ఇక్కడే కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గం దామోదర్ రెడ్డి వర్గం ఎమ్మెల్యే శామ్యూల్ వర్గంగా విడిపోయి పని చేస్తున్నారు దీనితో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు మధ్యన అయోమయం నెలకొంది మున్సిపల్ చైర్ పర్సన్ భర్త డాక్టర్ లక్ష్మీ నరసింహ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్యే వర్గంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు మాజీ మండలాధ్యక్షుడు పైల సోమిరెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు కార్పోతుల వెంకన్న ఎండి సమీర్ తదితరులు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అనుచరులుగా మోత్కూరు మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ మాజీ మంత్రి ఆ దామోదర్ రెడ్డి అనుచరులుగా పనిచేస్తున్నారు బయటికి కలిసి పని చేస్తున్నట్టుగా కనిపించిన అంతర్గతంగా ఎవరికి వారే అన్నట్టుగా ఆధిపత్యం కొనసాగిస్తున్నారు త్రిముఖ పోరులో మోత్కూర్ ఎస్సై బదిలీ అప్పటినుండి సింగిల్ విండో చైర్మన్ అవిశ్వాసం వరకు ఎవరి పంతంగా వారు పనిచేస్తున్నారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి తండ్రి ఇటీవల మరణించారు వారి అంత్యక్రియలకు వచ్చిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గీయులు మోత్కూర్లో ఘన స్వాగతం పలికారు మంత్రి వస్తున్నాడని తెలిసి ఎమ్మెల్యే మందల సామిల్ ఉండలేదని అదే రోజు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన ఉన్నప్పటికీ వాటిని చేయకుండా ఎమ్మెల్యే రద్దు చేసుకోవడం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఆయన వర్గీయులు చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది వెంకట్ రెడ్డి మోత్కూర్ రాకతో ఆయన వర్గీయులు ఆనందంతో పనిచేస్తున్నారు. వెంకట్ రెడ్డి వర్గీలను మోత్కూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యక్రమాలలో ప్రాధాన్యత కల్పించకపోవడమే కోమటిరెడ్డి వెంకటరెడ్డి వర్గీయులు తాడోపేడో తేల్చుకోవడానికి సిద్ధమై పనిచేస్తున్నారు రాబోయే స్థానిక ఎన్నికల వరకు సర్పంచ్ ఎంపీటీసీల జెడ్ పి టి సి ఎన్నికల వరకు పంతాలు ఇలానే కొనసాగితే కార్యకర్తల్లో అయోమయ నెలకుంటుందని పార్టీకి నష్టం జరుగుతుందని వాపోతున్నారు

## సమస్యల పరిష్కారం కోసమే ప్రజా ఉద్యమాలు

గుండాల నవంబర్ 21 (ప్రభాతవార్త :

నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీకి ప్రజలు ఆర్థిక సహాయ, సహకారాలు అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు ప్రజలను కోరారు.గుండాల మండలం మాసానిపల్లి గ్రామంలో గురువారం ఇంటింటికి సిపిఎం పార్టీ కార్యక్రమాన్ని మద్దెపురం రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి జలాలతో నవాబుపేట రిజర్వాయర్ నింపి గుండాల మండలంలోని చెరువులు,కుంటలు నింపాలని,యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపియం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నెల రోజులపాటు పాదయాత్ర నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మందితో రెండు రోజులపాటు వంటా వార్పులతో నిద్రలు చేసి ప్రభుత్వాన్ని మేల్కొల్పింది సిపియం పార్టీ అని గుర్తుచేశారు.మూసి నీటి కాలుష్యాన్ని అరికట్టాలని ప్రత్యామ్నాయ గోదావరి నీటిని అందించాలని బునాదిగాని కాలువ,భీమలింగం,పిలాయిపల్లి కాలువల సాధన కోసం వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని నిరంతరం పోరాటాలు నిర్వహించిందన్నారు.డిసెంబర్ 15,16,17, తేదీలలో చౌటుప్పలలో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా డిసెంబర్ 15 న వేలాదిమందితో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని,బహిరంగ సభకు జన సమీకరణక,మహాసభలు జిల్లా వ్యాప్త ఉద్యమ నిర్వహణకు ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలందరూ సహకరించి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ,బత్తిని బిక్షం,సోమయ్య,గాలయ్య పాల్గొన్నారు.



## ఘనంగా మత్స్య కార్మికుల దినోత్సవ వేడుకలు

గుండాల నవంబర్ 21 (ప్రభాతవార్త :

గుండాల మండలంలోని అనంతారం గ్రామంలో మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుండాల మండలం అధ్యక్షులు నాగార రమేష్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడుతూ సంఘ సభ్యులు కుల సంఘాల ఐక్యత కోసం పాటుపడాలన్నారు. మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు కొలిపాక స్వామి ,మండలం మండలం ముదిరాజ్ సంఘం నాయకుడు వెంకటయ్య, రాముడు ,బిక్షపతి ,రాము ,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు






## రాజీపడి సమస్యలు పరిష్కరించుకోవడమే రాజమార్గం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు

భువనగిరి రూరల్ నవంబర్ 21 (ప్రభాతవార్త :

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు, కార్యదర్శి వి. మాధవిలత సంయుక్త ఆధ్వర్యంలో గురువారం ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 14న జాతీయ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల ప్రాంగణంలో నిర్వహించబడుతుందని, ఈ లోక్ అదాలత్ లో రాజీ పడదగు అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, బ్యాంకు బకాయిల చెల్లింపులు, ట్రాఫిక్ కేసులు, టెలిఫోన్, బ్యాంక్ లకు సంబంధించి ప్రి లిటిగేషన్ కేసులను పరిష్కరింపబడుతాయని తెలిపారు. ఇట్టి అవకాశన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకోవాలి.

మోత్కూర్ నవంబర్ 21 (ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏబిసిడి వర్గీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించినందున కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుని ఏబిసిడి వర్గీకరణను చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బందెల శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గురువారం మోతుకూరు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ



సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానాన్ని కట్టుబడి ఉన్నామని మాట ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మరియు దళితులకు 10 లక్షల రూపాయలు కేసీఆర్ ప్రభుత్వం ఇస్తే ఎన్నికల హామీలు 12 లక్షల రూపాయలు ఇస్తానని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చేడేపల్లి అజయ్ కూరేళ్ల ప్రశాంత్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

భువనగిరి రూరల్ నవంబర్ 21 (ప్రభాతవార్త:

భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో భువనగిరి పట్టణం, మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మీ , శాదీముబారక్ ద్వారా 64,07,424/ రూపాయల విలువ చేసే 64 చెక్కులు, సీఎంఆర్ఎఫ్ ద్వారా 51,33,500/ రూపాయల విలువ చేసే 125 చెక్కులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంధాలయ చైర్మన్ ఆవేష్ చిస్తి, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలి

## ఎంఇఓ బాలునాయక్

మిర్యాలగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త

దేశ అభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక రంగానిది కీలక పాత్ర అని, సామాన్య ప్రజానీకంలో శాస్త్ర ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని విద్యార్థులు, ప్రజలు అలవర్చుకునేందుకు కృషి చేస్తున్న జనవిజ్ఞానవేదిక సంస్థ సేవలు అభినందనీయమని మిర్యాలగూడ మండల విద్యాదికారి బాలునాయక్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బకాల్‌వాడీ పాఠశాలలో ఏర్పాటు చేసిన మండలస్థాయి చెకుముకి పరీక్ష పేపర్‌ను పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సంయుక్తంగా ప్రారంభించారు. పేద విద్యార్థులకు సులభ శైలిలో మౌలిక అధునిక విజ్ఞాన శాస్త్ర అంశాల్ని పరిచయం చేసేందుకు జనవిజ్ఞాన వేదిక బాలల సైన్స్ మాసపత్రిక విద్యార్థి చెకుముకిని నడుపుత ందన్నార ు.ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు వారిలో దాగి ఉన్న అంతర్గత శక్తులనువెలికి తీసేందుకు ప్రతి ఏడాది లక్షలాది మంది విద్యార్థులను ఈ సంబరాల ద్వారా భాగస్వాములనుచస్తున్నజనవిజ్ఞానవేదికకృషి అభినందనీ యవ ఎన్నారు.అ



నంతరం మండలస్థాయిలో పరీక్ష నిర్వహించగా ప్రథమస్థానం పొందిన పాఠశాలలకు కస్తూరి ఫౌండేషన్ కో-అర్డినేటర్ గుడపాటి కోటయ్యాయాదవ్ సౌజన్యంతోమెమోంటోలను ఎంఇఓ, ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, గణేష్, జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, సీనియర్ నాయకులురమణారెడ్డిల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కోశాధికారి ఉస్మాన్‌అలీ, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనునాయక్, కర్నాటి శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కస్తూరి ప్రభాకర్, నల్లమేకల వెంకయ్య, విజయ్, నాగరాజు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు గూడూరులో శివుని రుద్రాభిషేకం,

## అయ్యప్ప మహాపడి పూజ

## -వ్యాపారవేత్త కన్నెగుండ్ల కరుణాకర్

మిర్యాలగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం గూడూరులో శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయంలో ఈనెల 22న శుక్రవారం సాయంత్రం 5:30గంటల నుండి స్థానిక సీతారామాంజనేయదేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా శివునికి రుద్రాభిషేకంఅయ్యప్ప మహాపడిపూజ నిర్వహిస్తున్నట్లు అర్యవైశ్య వ్యాపారవేత్త కన్నెగుండ్ల కరుణాకర్-ఉమామహేశ్వరి దంపతులు తెలిపారు. గురువారం అలయ ప్రాంగణంలో విలేకర్లతో అయన మాట్లాడుతూ పరమేశ్వరుడికి రుద్రాభిషేకం,అయ్యప్పస్వామి మహాపడిపూజ, అయ్యప్ప నవబిషేకంఅత్యంత వైభవంగా తన సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నట్లు



తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 1500మంది స్వాములతో అయ్యప్పస్వామిమహాపడిపూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాలను కేరళకు చెందిన కన్నన్ నంబోద్రి, మిర్యాలగూడ శ్రీ అయ్యప్పస్వామి అలయ పూజారి సురేష్, గురుస్వామి నాగరాజుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమానికి గూడూ రు, మిర్యాలగూడ పట్టణపరిసర ప్రాంతాల అయ్యప్పస్వాములు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై పరమేశ్వరుడి, శ్రీఅయ్యప్ప స్వామి అశీస్సులను పొందితీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాలు స్వీకరించి పూజా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

త్రిపురారం. ప్రభాతవార్త:

స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి, నైపుణ్యాల పెంపు, జీవనోపాదన మెరుగుదలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఏపిఎం ఎస్. అశోక్ కుమార్ అన్నారు. తెలంగాణ సంబరాలలో భాగంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలలో స్వయం సహాయక సంఘాలలో లేని మహిళలను గుర్తింపు తదితర అంశాల కొరకు గురువారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వయోజనురాలైనా ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో సభ్యత్వం పొంది పొదుపులతో పాటు బ్యాంకు లింకేజీ రుణాలను పొందాలన్నారు. అదేవిధంగా ఆర్థిక అక్షరాస్యతను సాధించేందుకు న్యూ ఎంటర్ప్రైజెస్ ప్రోగ్రాం కింద స్వయం ఉపాధి రంగాలను ఎంచుకోవాలన్నారు. అందుకు అవసరమైన శిక్షణ అందించేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీసీ దేవ్ సింగ్, సంఘ బంధాల కార్యనిర్వాక కమిటీ, ఆఫీస్ బేరర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుండే శాస్త్రీయ వైఖరులను అలవర్చుకోవాలి

## మాడుగులపల్లి ఎంఈఓ వెంకటమ్మ

మాడుగులపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త :

దేశ అభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక రంగానిది కీలక పాత్ర అని మాడుగులపల్లి మండల విద్యాధికారిని వెంకటమ్మ అన్నారు. సామాన్య ప్రజానీకంలో శాస్త్ర ప్రచారం చేస్తూ రాజ్యాంగం నిర్దేశించిన శాస్త్రీయ దృక్పథాన్ని, విద్యార్థులు,ప్రజలు అలవర్చుకునేందుకు కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదిక సంస్థ సేవలు అభినందనీయమన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మండల స్థాయి చెకుముకి పరీక్ష పేపర్ బండిల్‌ను పరీక్షకు వచ్చిన అన్ని పాఠశాలల విద్యార్థులు,ఉపాధ్యాయుల సమక్షంలో ఓపెన్ చేయడం జరిగింది.




# ఆర్థిక సహాయం అందజేత

ఆలేరు నవంబర్ 21 ప్రభాతవార్త

ఆలేరు మండలం శారాజిపేట గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆడెపు ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకొని గురువారం ఆలేరు మాజి ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ సహకారంతో మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల సెక్రటరీ జనరల్ రచ్చ రామనరసయ్య గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్. మాజీ ఉపసర్పంచ్. కంతి మహేందర్ మండల సీనియర్ నాయకులు మొరిగాడి అశోక్ మొరిగాడి ప్రభాకర్ దయ్యాల సమ్మన్న కదారి బాలయ్య సందపెల్లి రాంనర్సయ్య కొత్తపెల్లి కిష్టయ్య పుట్టల రమేష్ పుట్టల నరేష్ కళ్లెం రవి పుట్టల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# దూది వెంకటాపురం హైస్కూల్ లో గ్రంథాలయం ప్రారంభం

రాజపేట, నవంబర్ 21 ప్రభాతవార్త



రాజపేట మండలం దూది వెంకటాపురం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. విజయలక్ష్మి గురువారం పాఠశాల గ్రంథాలయం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులునరసింహాచారి, వెంకటేశ్వర్లు,రవీందర్,శ్రీనివాస్, ఎలేందర్ రెడ్డి, కనకయ్య, మ ధు,విజ య్‌కుమార్‌పలువురు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

# వ్యాధుల నుండి పశుసంపదను సంరక్షించుకోవాలి

## -మండల పశువైద్యాధికారిణి డాక్టర్ దుర్గారమాదేవి

మిర్యాలగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త



వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రధానమైన పశు సంపదను వ్యాధుల భారీన పడకుండా సంరక్షించుకోవాలనివి మిర్యాలగూడ మండల పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి అన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ, పశువర్ధకశాఖల సంయుక్త అధ్వర్యంలో మండలంలోని గోపాలమిత్రులు గురువారం మిర్యాలగూడ మండలం అలగడపలో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 62 నల్లజాతి పశువులకు వివిధ రకాల వ్యాధుల్ని గుర్తించి చికిత్స అందించడంతో పాటు, 45 దూడలకు నట్టల నివారణమందులను తాపించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ పశువర్ధకశాఖలో విధులు నిర్వహిస్తున్న గోపాలమిత్రులు ఇలాంటి శిబిరాలునిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జ్ఞానేశ్వర్‌ప్రసాద్, జేఏవోలు జానీపాపా, వెంకటేశ్వర్లు, వెటర్నరీ సహాయకులుశ్రీకాంత్, సూపర్‌వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రులు హరికృష్ణ, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్, దైద శ్రీను, అశోక్, సందీప్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప అలయంలో జయవీర్ ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని అశోక్‌నగర్ అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందరు జయవీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.అయ్యప్ప మాలదారణ చేసిన జయవీర్ మొదటిసారి అలయానికి రాగా అలయ కమిటి సభ్యులు, పారిశ్రామికవేత్త గుడిపాటి నవీన్, వెంకటేశ్వర్‌రావు, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డిలు ఘనంగా సన్మానించారు. అనంతరం జయవీర్ మాట్లాడుతూ ఈనెల 27న హాలియా పట్టణంలో అయ్యప్పస్వామి మహాపడిపూజ ఏర్పాటు చేశామని, మాలధారణ ధరించిన స్వాములు పెద్ద సంఖ్యలో హాజరుకావాల్సిందిగా కోరారు.

# మిత్రమా అధైర్య పడకు అండగా ఉంటాం

## ఎన్ఆర్ఐ జానకిరామ్ రెడ్డి.

త్రిపురారం. ప్రభాతవార్త:

బాల్య స్నేహితుడు, విద్యావేత్త, పూర్వ పాత్రికేయులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు చల్లబట్ల వెంకటరామిరెడ్డి అనారోగ్యానికి గురి కావడంతో ఆయనను సహచర బాల్య మిత్రులతో పాటు స్నేహితులు పరామర్శించి వైద్య ఖర్చు నిమిత్తం ఆర్థిక సాయం అందజేస్తున్నారు. అందులో భాగంగానే గురువారం 10వ తరగతి సహచర పూర్వ విద్యార్థులైన అనుముల శ్రీనివాసరెడ్డి, పులిజాల విష్ణు కుమార్, అనుముల వెంకట్ రెడ్డి ల ద్వారా ఎన్నారై మజ్జిగ జానకిరామ్ రెడ్డి రూ 25,000/ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పంపిన సందేశంలో చిరకాల మిత్రుడు బాధితులు వెంకట్రాంరెడ్డి అనారోగ్యానికి గురి కావడం తనను తీవ్రంగా కలచి వేసిందని" అధైర్య పడొద్దు మిత్రమా అండగా ఉంటామంటూ " స్నేహితులందరూ ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు

# ప్రభుత్వ పథకాలపై గ్రామాలలో కళాజాత ప్రదర్శన

*తిరుమలగిరి నవంబర్ 21 ప్రభావత వార్త.*

ప్రజా పాలన కళాయాత్ర తిరుమలగిరి మండల కేంద్రంలో తొండ తటిపాముల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కు గ్యాస్ సిలిండర్ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత కరెంటు యువతకు ఉద్యోగాలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా జిల్లా నలుమూలల ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు చేస్తున్నాము ప్రజలకు అర్థమయ్యేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి



మండలం ఎంపీవో భీమ్ సింగ్ మున్సిపాలిల్ బిల్ కలెక్టర్ మామిడి రాములు సిహెచ్ పరశురాములు పాల్వాయి వెంకన్న తొండ కార్యదర్శి యాకుబ్ రెడ్డి తాటిపాముల కార్యదర్శి రాజు సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సాయి గడ్డం ఉదయ్ వెన్నెల నాగరాజు పాలకుర్తి శ్రీకాంత్ మాగి శంకర్ పాక ఉపేందర్ మేడిపల్లి వేణు గజ్జి మంజుల సిరిపాంగి రాధ మల్లెపాక శిరీష ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సృజనాత్మకతను వెలికి తీయడంలో టాలెంట్ టెస్ట్ లు దోహదం చేస్తాయి

*తుంగతుర్తి నవంబర్ 21. ప్రభాతవార్త*

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో టాలెంట్లు టెస్టులు దోహదం చేస్తాయని మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ప్రజల్లో శాస్త్ర సాంకేతిక విప్లవానికి బాటలు వేస్తూ మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్ ను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న ఏకైక సంస్థ జన విజ్ఞాన వేదిక అన్నారు. విద్యార్థుల్లో వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించి బావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. సమాజంలో శాస్త్ర ప్రచారం శాస్త్ర దృక్పథం పెంపొందించడం బాధ్యతగా స్వీకరించి బాల్యం నుంచే విద్యార్థుల్లో మూఢనమ్మకాలను తొలగించి సైన్స్ పట్ల ఆసక్తి కలిగించడానికి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమని అన్నారు. మండల స్థాయి ప్రతిభా పరీక్షలకు 17 పాఠశాలల నుండి 51 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల విభాగంలో శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, ప్రభుత్వ పాఠశాలల తెలుగు మీడియం విభాగంలో జడ్.పి.హెచ్.ఎస్ అన్నారం ప్రథమ స్థానం వెంపటి



ద్వితీయ స్థానం ప్రభుత్వ పాఠశాలల ఇంగ్లీష్ మీడియం విభాగంలో జడ్పిహెచ్ఎస్ తుంగతుర్తి ప్రథమ స్థానం గొట్టిపర్తి ద్వితీయ స్థానం గురుకుల విభాగంలో టిజీఆర్ఎస్ బాలుర గురుకుల పాఠశాల ప్రథమ స్థానం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. వీరికి మండల కేంద్రంలోని మణికంఠ బుక్ స్టాల్ యజమాని తొట్ల సుధాకర్ బహుమతులు ప్రధానం చేయగా వాటిని మండల విద్యాశాఖ అధికారి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెకుముకి కన్వీనర్ ఎడ్ల గోపయ్య మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 సర్వీసెస్ పరీక్ష కొరకు రెండు ఫ్రీ ఫుల్ లెంగ్త్ మాక్ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలి

*సూర్యాపేట నవంబర్ 21 ప్రభాతవార్త:*

మైనారిటీ సంక్షేమ శాఖ, జిల్లా ఆధ్వర్యములో, మైనారిటీ యువతకు ముస్లిములు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, బౌద్ధులు , పారసీయులకు తెలంగా ణపబ్లిక్ సర్వీస్ కమిషన్ వారిచే నిర్వహించబడుచున్న గ్రూప్ 2 సర్వీసెస్ పరీక్ష కొరకు రెండు ఫ్రీ ఫుల్ లెంగ్త్ మాక్ టెస్టులు నిర్వహించుటకు దరఖాస్తులు ఆహ్వానించబడి నట్లు. మైనారిటీ సంక్షేమ శాఖ, అధికారి, కె. జగదీష్. ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇట్టి పరీక్షా కొరకు దరఖాస్తు చేసుకొనుటకు గాను చివరి తేది: 29112024. ఈ యొక్క మాక్ టెస్టు డిసెంబర్, 2024,02,03,09 మరియు 10వ తేదిలలో, ఉదయం 10:30 నుండి సాయంత్రం 4:30 వరకు నిర్వహించబడును అని తెలియచేశారు. ఇట్టి ఫుల్ లెంగ్త్ మాక్ టెస్ట్ పరీక్ష కొరకు , జిల్లా లో గ్రూప్ 2 పరీక్షా కొరకు అప్లై చేసుకు న్నమైనారిటీ యువతీ యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరనైనది మరిన్ని వివరములకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయము, సూర్యాపేట జిల్లా, రూమ్ నెం యాఫ్ 5, సూర్యాపేట నందు , ఫోన్ నెం: 9247720650, 9492611057 కు సంప్రదించ వలసినదిగా తెలిపారు.

## నష్టపరిహారం చెల్లించాలని ఆర్డీవోకు వినతి

*తిరుమలగిరి నవంబర్ 21 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలం లోని తొండ గ్రామ పరిధిలోని దేవాదుల కాలువ వెళుతున్న చొక్కా రావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ ఫేస్ 3 కాలువ తవ్వకాల్లో భూములు కోల్పోతున్న రైతులకు నష్ట పరిహా రం పెంచాలని తొండ గ్రామానికి చెందిన రైతులు గురువారం సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవరావుకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 2018లో ప్రభుత్వం భూసేకరణ కోసం తొమ్మిది లక్షలు ఇస్తామని చెప్పి ప్రస్తుతం భూముల ధరలు పెరిగాయని తెలిపారు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు ఈ సందర్భంగా ఆర్డీవో వేణుమాధవరావు మాట్లాడుతూ రైతులు చెప్పిన అభిప్రాయాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరిప్రసాద్ డిప్యూటీ తాసిల్దార్ జానీ మమ్మద్ రైతులు గూటం సోమనసయ్య సోమిరెడ్డి బి వెంకన్న వేల్పుల నరయ్య లింగమల్లు కుమార్ గంగయ్య మల్లేష్ లక్ష్మి సుధీర్ రావు సోమ సుందర్ పుల్లయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులకు బోధించిన తాసిల్దార్ అమీన్ సింగ్

*మద్దిరాల /నవంబర్ 21:ప్రభాత వార్త :*

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని తాసిల్దార్ అమిన్ సింగ్ అన్నారు. గురువారం మద్దిరాల మండల ప్రరిధిలోని రెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బోధించి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలలో 10కి 10 తెచ్చిన విద్యార్థులకు సొంత ఖర్చులతో నగదు తో పాటు మెమోంట్ అందజేస్తామని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఎండి షరీఫ్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# సూర్యాపేట వార్త

## ఐకెపి కేంద్రాలను పరిశీలించిన సూర్యాపేట ఆర్డిఓ

*తిరుమలగిరి నవంబర్ 21 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో పిఏసిస్ మరియు ఐకెపి కేంద్రాలను సూర్యాపేట ఆర్డిఓ ఆర్ వేణుమాధవ్ గురువారం నాడు పరిశీలించారు. రైతులు తేమశాతం లేకుండా పట్టాలని సూచించారు. నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు అలాగే ఐకెపి కేంద్రంలోని మిల్లును ట్యాగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బి.హరిప్రసాద్ డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహమ్మద్ సిసి ఇద్దయ్య వివో ఏ మల్లేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం

*నూతనకల్. నవంబర్ 21 ప్రభాత వార్త.*



.. మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల్లో చేర్చి పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు చూడాలని అంగన్వాడి సూపర్వైజర్ మంజులత పద్మాలు కోరారు గురువారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలో ఎలాంటి ఒత్తిడి లేకుండా చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన అందించడం జరుగుతుందని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందజేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విద్యార్థి విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ

*మద్దిరాల /నవంబర్ 21:ప్రభాత వార్త :*



చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయిలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతి మండల పరిధిలోని గోరంట్ల జిల్లా పరిషత్ విద్యార్థులు శివ సాగర్ నితిన్ ద్వితీయ బహుమతి మండల పరిధిలోని చిన్ననేమీలా గ్రామం జిల్లా పరిషత్ చెందిన విద్యార్థులు తేజశ్రీ శిరీష కార్తీక విద్యార్థులకు బహుమతులు ఎంఈఓ వెంకట్ నారాయణ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీ , ఎండి షరీఫఉన్నిసా బేగం, ఉపాధ్యాయులు శ్రీనివాసు, సల్మాన్, ఉపేందర్, ఇందిరా, రమేష్, బిక్షం, శ్రీను, ప్రభాకర్, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థుల్లో ప్రతిభ ను గుర్తించేందుకే చెకుముకి

*ృమోతె..నవంబర్21, ప్రభాతవార్త ..*



.పాఠశాల స్థాయి లో విద్యార్థులలో ప్రతిభ ను గుర్తించేందుకే చెకుముకి టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నట్లు మండలవిద్యాధికారికె. గోపాలరావు అన్నారు. గురువారం మం డల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక , కన్వీనర్ ఎలిపెద్ది సుధాకర్ రెడ్డి ఆధ్వర్యం లో విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతితోపాటు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభా బాయ్, ఉపాధ్యాయులు ఉష, రమేష్ ,సురేష్ రెడ్డి ,నాగేశ్వరరావు , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ముదిరాజులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

మోటకొండూర్ ప్రభాతవార్త

ముదిరాజులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని ముదిరాజ్ సంఘం ముత్తిరెడ్డిగూడెం గ్రామ అధ్యక్షులు జొరుక ఎల్లేష్ నాయకులు గుర్రాల రవి అన్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని ముదిరాజ్ సంఘం జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తులను బీసీ డీ లో చేర్చడంతో వారు విద్య, ఉద్యోగ రంగాల్లో వెనకబడి అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. వెంటనే బీసీడి నుండి బీసీ ఏ లోకి మార్చాలని



కోరారు .ముదిరాజ్ కులస్తులంతా ఆర్థికంగా రాజకీయంగా బలపడాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజులు అన్ని గ్రామాల్లో తమ సత్తాచాటాలని పిలుపునిచ్చారు.




## మోడల్ స్కూల్ ను పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్

తుర్కపల్లి , నవంబర్ 21 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్లో డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ మధ్యాహ్నం భోజనం, సరుకులు, కూరగాయలు ,రేషన్ సరుకులను, క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తరగతి గదులను పర్యవేక్షించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి సిలబస్, ప్రాక్టికల్స్, స్టడీ అవర్స్, మొదలైన విషయాల ను చర్చించి, అనంతరం టీచర్లతో సమావేశమై పదవ తరగతి, ఇంటర్మీడియట్, విద్యార్థుల ఉత్తీర్ణ శాతం పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఒ మంజరి, రవికుమార్,



రాము, ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయులు, మహేష్, నవీన్, సునీత, సత్య సిద్ధార్థి, కార్తీక్ ,చంద్రారెడ్డి ,మధులు, తదితరులు, వారి వెంట ఉన్నారు

## సదర్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం

రాజపేట, నవంబర్ 21 ప్రభాతవార్త



సదర్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. రాజాపేట మండలం సింగారం గ్రామం లో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ సమ్మేళనం బుధవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, లడ్డు యాదవ్ లు పాల్గొన్నారు. సింగారం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఐలయ్య హామీ ఇచ్చారు. సదర్ సమ్మేళనాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించినందుకు శ్రీకృష్ణ యాదవ సంఘం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమము శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షుడు గుర్రాల రాములు యాదవ్, గుర్రాల తిరుమలేష్ యాదవ్, పేరమైన సోములు యాదవ్, యూత్ లీడర్స్ గుర్రాల నరేష్ యాదవ్, మేడమైన శంకర్ యాదవ్, బొల్ల ఐలయ్య యాదవ్, కుల పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు. నాలుగో సారి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు చెప్పారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి

భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. గురువారం పోచంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ క్యాంపియన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని ఆరోపించారు. మూడు సంవత్సరాలుగా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి రూ.6300 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయి,పత్రికా ప్రకటనకే పరిమితం అవుతున్న ఈ ప్రభుత్వం హామీల విషయంలో శూన్యం ప్రదర్శిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలల బంద్ చేసే పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.



తెలంగాణలో విద్యార్థుల సమస్యల గోడును వినేది ఎవరని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు, లేనియెడల జిల్లాలో ఎక్కడికక్కడ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేసి విద్యార్థులను ప్రైవేటు అధ్యాపకులను ఆదుకోవాలని కోరారు , ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు , మంచాల మధు, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రావణ్, కార్తీక్ ,దినేష్, తరుణ్, మమత, సురేఖ, మధుప్రియ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం

తుర్కపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మండల మత్స్యశాఖ అధ్యక్షుడు లోకుల నరసింహులు జెండాను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి చేస్తున్నట్టు తెలిపారు. ముది రాజులను బీసిడి నుంచి బీసీఏ చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాగుల జహంగీర్, పాముల వెంకటేష్, యాట రవి, సిద్ధంకి మహేష్ ,పాముల మల్లేష్, ఏదుముల మహేష్, లోకుల రవి పాల్గొన్నారు

## పోలీసు శాఖ స్థలాన్ని పరిశీలించిన సీపీ, డీసీపీ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట మండల పరిధిలోని సైదాపురం గ్రామ శివారులో గల పోలీసు శాఖకు సంబంధించిన స్థలాన్ని గురువారం రాచకొండ సీపీ సుధీర్ బాబు, డీసీపీ రాజేష్ చంద్రలు పరిశీలించారు. ఈ స్థలంలో ఆర్మీ రిజర్వ్ హెడ్ క్వార్టర్ నిర్మాణం, పోలీస్ ట్రైనింగ్ కాలేజీలను ప్రారంభించాలని దానికి సంబంధించిన విధివిధానాల గురించి చర్చించారు. తదుపరి భువనగిరి జోన్ లో గల కేసులకు సంబంధించి రివ్యూ చేశారు. అనంతరం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా మత్స్యకార దినోత్సవ వేడుకలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘ భవనంలో ముదిరాజ్ సంఘం నాయకులు జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. ముదిరాజ్లను బీసీ (డీ) నుంచి బీసీ (ఏ) లోకి మార్చాలని,మత్స్యకారులకు అందవలసిన ప్రోత్సాహకాలను ప్రభుత్వం తక్షణమే మంజూరు చేయాలని కోరారు. ముదిరాజులకు రాజకీయ పరంగా పార్టీలకు అతీతంగా ఉన్నత స్థానాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో మత్స్యకార సంఘ చైర్మన్ పుర్మ బాలయ్య, మల్లాపురం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మంద కృష్ణ, ఉపాధ్యక్షులు సెక్రటరీలు, మల్లాపూర్ గ్రామ ముదిరాజు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండల పరిధిలోని మొరిపిరాల గ్రామంలో బెజ్జనబోయిన బాలమల్లయ్య ముదిరాజ్ అధ్యక్షతన ఆలేరు ముదిరాజ్ మహాసభ ఇంఛార్జ్ చామకూర నారాయణ ముదిరాజ్ గురువారం ఆధ్వర్యంలో మత్స్య కార్మిక దినోత్సవం ఘనంగా నిర్వహి సందర్భంగా జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బెజ్జనబోయిన బాలయ్య, మారయ్య,వెంకటేష్ ఎద్దు శంకరయ్య,బెజ్జనబోయిన నర్సింహ్మ,సురేష్,దిలీప్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ టిడిపి బలోపేతానికి కృషి చేయాలి

భూదాన్ పోచంపల్లి, ప్రభాత వార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలను అనుసారంగా మున్సిపల్ కేంద్రంలోని ముక్తాపూర్ గ్రామంలో యాదాద్రి భువనగిరి జిల్లా టిడిపి అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బడుగు దానయ్య, భైరు లక్ష్మ రాజు, కల్లూరి నవీన్, ఈట ముని లక్ష్మయ్య, మునుకుంట్ల రామచంద్రం, తీగల కిషన్, కొక్కుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## హోంగార్డ్ ఉదారత

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్టలోని బస్టాండ్ ఆవరణం నుంచి శ్రీలక్ష్మీన రసింహస్వామి దర్శనార్థమై మణికొండ కావ్య ,శ్రీవాణిలు దర్శనానికి వెళ్లే తొందరలో బస్టాండ్ వద్దలో సెల్ఫోన్ పోగొట్టుకున్నారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ శ్రీశైలం అదిగమనించి దొరికిన మొబైల్ని మైక్ అనౌన్స్మెంట్ ద్వారా ఇప్పించి దొరికిన 1 ప్లస్ 7 ప్రో సుమారు రూ.60 వేల విలువగల మొబైల్ ని భక్తురాలికి అప్పజెప్పడం జరిగింది.



## చెకుముకి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతి ప్రధానం

*నేరేడుచర్ల,నవంబర్21(ప్రభాతవార్త) :*

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈవో సత్యనారాయణ రెడ్డి, నేరేడుచర్ల ఉన్నత పాఠశాలఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులుమాతంగి సైదులు లు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం గెలుపొందిన పలు పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు విజయకుమార్, శ్యాంబాబు, ఆర్ సత్యనారాయణ, శ్రీనివాస్, మాధవి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలి

*చింతలపాలెం (ప్రభాత వార్త) నవంబర్ 21 :*

మూడ నమ్మకాలకు దూరంగా విద్యార్దులు శాస్త్రీయ అవగాహన పెంచుకోవాలని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు..గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో చెకు ముకి టాలెంట్ టెస్టును మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థులకు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విజ్ఞానమే దేశ్ ప్రగతికి సోపానమన్నారు.. విద్యార్థి దశ నుంచే సైన్సు పై, శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు.. కష్ట పడి చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటు ందన్నారు.. నేటి కంప్యూటర్ యుగంలో మూడ నమ్మకాలతో, ప్రజలు అనారోగ్యాల పాలవుతూ, ఆర్థికంగా కూడా నష్టపోత ున్నారు..గ్రామాల్లో మూడ నమ్మకాలు తొలగించేందుకు విద్యార్దులు తమ వంతు కృషి



చేయాలన్నారు...అనంతరం చెకుముకి పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు..గెలుపొందిన కార్యక్రమంలో తహశీల్దార్ సురేందర్ రెడ్డి, ఎస్సై అంతి రెడ్డి, ఏ ఒ శశాంక్, డీసీసీబీ డైరెక్టర్ రంగా చారి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు...

## క్రీడా రంగంలో మేళ్లచెరువు అగ్రస్థానంలో ఉండాలి

*మేళ్లచెరువు నవంబర్ 21 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన మేళ్లచెరువులో గురువారం జరిగిన చెకుముకి క్రీడా బహుమతుల ప్రదానోత్సవ సభలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడు తూ క్రీడా రంగంలో మేళ్లచెరువు మండలం అగ్రస్థానంలో ఉండాలని అన్నారు. చెకుముకి పోటీల్లో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేళ్లచెరువుకు, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురంకు అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో ప్రథమ బహుమతి ఐడియల్ పాఠశాలకు, రెండవ బ హుమతి న్యూ ఆరంజ్ పాఠశాలకు అందజేశారు. బహుమతుల దాత, మాజీ ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు దంపతులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, విదా ్యర్థులు, స్కూల్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం - 50 కేజీల బియ్యం అందజేత

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఇద్దరు మాల సోదరుల కుటుంబాలకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్షులు దగ్గుపాటి బాబూరావు గురువారం ఒక్కొక్క కుటుంబా నికి 25 కేజీల బియ్యం చొప్పున అందించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ



తుంటి ఎముక విరిగి బాధపడుతున్న రు ంజా రాములుకు 25 కేజీల బియ్యం , అలాగే ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జెట్టి వెంకటేశ్వర్లు కుటుంబానికి 25 కేజీల బియ్యంను అందజేయడం జరిగి ందనా ్నరు. ఈ సందర్భంగా పేద మాలల కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడంలో ముందుంటామని అన్నారు. రాష్ట్రంలో ఏ బి సి డి వర్గీకరణ పేరు తో మాలలకు అన్యాయం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులను అడ్డుకునేందుకు మాలలంతా ఐక్యంగా ముందుకు కదలాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుల జ్ఞానయ్య, గొట్టెముక్కల రాములు, దాసరి పున్నయ్య, బొల్లెద్దు అరుణ్, గొబ్బి రాము, ఇట్టిమళ్ల వినోద్, కోలపూడి ప్రవీణ్, మాడుగుల దశరథ్, పాశం నర్సి ంహారావు, కోటమ్మ, కందుల వెంకటేశ్వర్లు, దార్ల ప్రసంగి, బాలక ృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టిజెఏ అనుబంధ ప్రెస్ క్లబ్ ప్రారంభం - ప్రారంభించిన ఆర్డీవో

### వి.శ్రీనివాసులు, పాల్గొన్న జర్నలిస్టులు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని ఇంది రాచౌక్ వద్ద టిజెఏ అనుబంధ ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని ఆర్ ్డవో వి.శ్రీనివాసులు గురువారం జర్నలిస్ట్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట ్లాడుతూ జర ్నలిస్టులు అవినీతిని ఎండ గట్టడానికి తమ కలానికి పదును పెట్టినప్పుడే మెరుగైన సమాజం సాధ్యమవుతుందని ఆర్డీవో వి.శ్రీని వాసులు అన్నారు.



టిజెఏ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ టిజెఏ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్,ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు రమణరావు, రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రనాథ్‌ల నాయకత్వంలో జర్నలిస్ట్ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. జర్నలిస్ట్ రంగంలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డుతోపాటు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో శ్రీనివాసులును జర్నలిస్టులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జర ్నలిస్ట్ నాయకులు నాగేంద్రచారి, షేక్ నవాబ్‌జానీ, నందిగామ నాగేందర్, మహ్మ ద్ యాసిన్‌బాబా, షేక్ జానీపాషా, షేక్ రహీం మౌలానా, మహ ్మద్ ఖయ్యూం, కొత్తపల్లి మధుసూదన్, పెందుర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 1న జరిగే బ్రాహ్మణ సంఘ వనభోజనాల కార్యక్రమంలో పాల్గొనాలి

*. హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త,*

నవంబర్ 21 డిసెంబర్ 1న హుజూర్ నగర్ పట్టణంలోని కల్వకొలను వెంకట వరప్రసాద్ సోదరుల కు చెందిన మామిడి తోటలో నిర్వహించే బ్రాహ్మణ సంఘం కార్తిక వన సమారాధన కార్యక్రమం ( వనభోజనాలు ) విజయవంతం చేయాలని బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు నారపురాజు వెంకటేశ్వరరావు కోరారు..హుజూర్ నగర్ బ్రాహ్మణ సేవా సంఘ కార్యవర్గ సమావేశం గురువారం అధ్యక్షులు నారపరాజు వెంకటేశ్వర రావు గృహంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా వన సమరాదన కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్స రం నిర్వహించే మాదిరిగా ఈ ఏడాది నిర్వహించే వన సమారాధన కార్యక్రమంలో బ్రాహ్మణ సోదరులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఇట్టీ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ముడుంబ దామోదరా చార్యులు, బలరామమూర్తి, శ్యాంసుందర్, ఉమా, రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థులు సైన్స్ పై అభిరుచి పెంపొందించుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 21,*



హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెకుముకి ప్రతిభాపాటవ పరీక్షలు జన విజ్ఞాన వేదిక సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల నోడల్ అధికారి బీరెల్లి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పై అభిరుచిని పెంపొందించుకోవాలన్నారు. సైన్స్ నూతన ప్రయోగాలను తెలుసుకోవడమే కాకుండా మూఢనమ్మకాలను పారద్రోలాలని అన్నారు. సమాజంలో విజ్ఞాన శాస్త్రం అభివృద్ధిని,జ్ఞానాన్ని పెంపొందించుకొని నూతన ఆవిష్కరణలు తీసుకురావాలని కోరారు. అనంతరం జిల్లా స్థాయికి ఎంపికైన పాఠశాలల విద్యార్థులకు మెమెంటోల తో పాటు పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులందరికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్ర కమంలో ప్రధానోపాధ్యాయురాలు. జయ వాణి దేవి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నలబోలు శ్రీనివాస్ రెడ్డి, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకుల, సంక్షేమ హాస్టళ్లకు ప్రత్యేక అధికారులను నియమించాలి

*నేరేడుచర్ల నవంబర్ 21(ప్రభాతవార్త)*

ప్రభుత్వ సంక్షేమ గురుకుల వసతి గృహాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని కోరుతూ బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పర్స రాంబాబు కు వినతిపత్రం అందజేశారు. గురువారం అదనపు కలెక్టర్ నేరేడుచర్ల తహసి ల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీకి రాగా ఇచ్చిన వినతి పత్రంలో రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల, సాంఘిక



సంక్షేమ హాస్టళ్ల లో కలుషిత ఆహ ారాన్ని భుజించడం వల్ల అనేకమంది అనేకమంది విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురవుతున్నారని,గత సంవత్స ర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటిఎన్నో సంఘటనలు జరిగాయన్నారు. ప్రభుత్వం విచారణకు ఆదేశించి చేతులు దులుపు కుంటుందని దీంతో ఇలాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ పున ారావృ నమ్మకం వమ్ము కాకుండా ఉండాలంటే ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్ల కు ప్రత్యేక అధికారులను నియమించి నిరంతరం పర్యవేక్షణలో ఉంచాలని కోరారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

*. మఠంపల్లి. నవంబర్ 21 ప్రభాతవార్త:*

పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు గురువారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అయ్యప్ప సన్నిదానాల్లో భక్తులకు అన్నదానాలు

చౌటుప్పల్, నవంబర్ 21 (ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా గురువారం మొగుదాల రమేష్‌గౌడ్-సాహితీ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ వార్డ సభ్యులు బత్తుల విప్లవ్‌కుమార్, తోర్పునూరి నర్సింహా, చెవగోని మహేష్‌గౌడ్; ఐతరాజు శ్రీనివాస్, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, ఉప్పునూతల నరిసింహా, మేకల అనిల్, మీసాల శ్రీకాంత్, జగన్, మార్గం శేఖర్, సప్పిడి శేఖర్‌రెడ్డి, చెవ్వగోని శ్రీకాంత్ తదితరులున్నారు. కొయ్యలగూడెంలో..

కొయ్యలగూడెంలోని శ్రీశ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్ష మాల ధారణ స్వాములకు ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమంను గురువారం ట్రస్టు సభ్యులు టేకుల దామోదర్‌రెడ్డి-మమతారెడ్డిల దంపతులు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ మాచర్ల కృష్ణ, సెక్రటరీ రవ్వ సంతోష్, జంగం సురేష్‌రెడ్డి, వర్కాల శ్రావణ్‌కుమార్, నల్లెంకి శ్రీనివాస్, కడగండ్ల శ్రీనివాస్, డాకోజి శశికాంత్, ట్రస్టు సభ్యులు తదితరులున్నారు.



చౌటుప్పల్ వార్త

## కుంట్లగూడెంలో 'దివీస్' ఉచిత మెగా వైద్య శిబిరం

చౌటుప్పల్, నవంబర్ 21 (ప్రభాతవార్త




చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు దివీస్ యాజమాన్యం సౌజన్యంతో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డా॥జయంత్ ప్రారంభించి విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత వైద్యం అందించి దివీస్ యాజమాన్యం అందించిన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివీస్ తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎ.అనిత, వైద్య సిబ్బంది, దివీస్ అధికారులు జి.వెంకటేశ్వర్లు, వి.కృష్ణ తదితరులున్నారు.

## పేద ప్రజల సమస్యలను పరిష్కరించాలి


చౌటుప్పల్, నవంబర్ 21 (ప్రభాతవార్త

రాష్ట్రంలోని పేద ప్రజలు అయిన బిసి, ఎస్సీ, ఎస్టీ, ఇబిసి ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని డిఎస్‌పి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్యను అందించాలని, నాణ్యమైన ఉచిత వైద్యం అందించి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ డిఎస్‌పి ఆధ్వర్యంలో తహశీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శివకుమార్, జోగు స్వామి, చెక్క సాయి, చెగూరి నరేందర్, రెడపాక నరేష్, యంజాల శ్రీకాంత్ తదితరులున్నారు.



## మందోళ్లగూడెంలో అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టివేత

చౌటుప్పల్, నవంబర్ 21 (ప్రభాతవార్త





చౌటుప్పల్ మండలం మందోళ్లగూడెం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గొర్రె శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో అక్రమంగా ఐఎంఎల్ఎఫ్ మద్యం విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మేరకు హెచ్‌సి ఎన్.రవిశేఖర్ మహంతి, కృష్ణలను గ్రామానికి పంపిచి తనిఖీ చేయగా అక్రమంగా ఐఎంఎఫ్ఎల్ మద్యంను విక్రయిస్తూ పట్టుబడినట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ తెలిపారు. ఈ మేరకు అతడి ఇంట్లో నుంచి గ్రీన్ బీర్లు 2, కింగ్ ఫిషర్ బీర్లు 7, ఓసి 90 ఎంఎల్ బాటిల్స్ 11, ఐబి 180 ఎంఎల్ బాటిల్స్-2లను స్వాధీనం చేసుకుని అతడిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో మద్యం బెల్టు షాపుల ద్వారా మద్యంను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## బ్యాంకుల్లో జరుగుతున్న చోరీలపై అప్రమత్తంగా ఉండాలి

చౌటుప్పల్, నవంబర్ 21 (ప్రభాతవార్త



బ్యాంకుల్లో చోరీలు జరుగుతున్న తరుణంలో బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్ పేర్కొన్నారు. గురువారం చౌటుప్పల్‌లోని ఎస్‌బిఐ, ఏపిజివిబి బ్యాంకు మేనేజర్లు, సిబ్బందితో కలిసి ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారికి బ్యాంకుల్లో జరుగుతున్న చోరీలు, వాటిని అరికట్టే చర్యలు, సిసి టివీల ఏర్పాటు, సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు, అలారం తదితర అంశాలపై వివరించారు. ఈ సమావేశంలో ఎస్ఐ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాచకొండను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 21 (ప్రభాతవార్త



రాజుల కాలం నుంచి ఎంతో ప్రాచుర్యం కలిగిన రాచకొండను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని రాచప్ప సమితి ప్రతినిధులు గురువారం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు విన్నవించారు. గతంలో రాచకొండను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తూ డిక్లేర్ సైతం చేసిందని, అందుకు భిన్నంగా భువనగిరి ఖిల్లాకు ఆమోదం తెలపడంతో రాచకొండను విస్మరించారన్నారు. రాచకొండలోని ప్రాచీన కట్టడాలు, గుళ్ళు, గోపురాళ్లు, ఆనవాళ్లను పరిరక్షించాలని రాచప్ప సమితి ప్రధాన సలహాదారులు కదారు అంజిరెడ్డి విన్నవించారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన ఏపీఎం చంద్రశేఖర్

మాడుగులపల్లి, నవంబర్ 21 (ప్రభాతవార్త :

మాడుగులపల్లిమండలములోని పాముల పహడ్, చిరువ ర్తి, ఆ గమోత్కూర్ సెర్ప్(ఐకేపీ) ధాన్యం కొనుగోలు కేంద్రాలను మాడ్గులపల్లి ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ సీసీ నాగయ్యతో కలిసి సందర్శించి బుక్స్ వేరిఫై చేసి ధాన్యం కొనుగోలు నిర్వాహకులకు ఏ ఈ ఓ సర్టీఫై చేసిన ఎఫ్ఏక్యూ ప్రకారం ఉన్నటువంటి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయలన్నారు. అన్‌లోడ్ అయిన ధాన్యానికి సంబంధించి సంబంధిత మిల్లుల నుండి ట్రక్ షీట్స్ తీసుకొచ్చి ట్యాబ్ ఎంట్రీ కంప్లీట్ చేసి బిల్స్ పెట్టాలన్నారు. గురువారం వరకు ఈ పీపీసీలో 3606.80 క్వింటాళ్ళ ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది ధాన్యం లోడ్ వేయగా ఒక వేళ స్టాక్ మిగిలితే టార్పాలిన్స్‌తో భద్రపర్చుకోవాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో సీసీ నాగయ్య, విఓ అధ్యక్షురాళ్ళు ఎల్లమ్మ సంధ్య విఓఎలు పావని, సైదులు ట్యాబ్ ఆపరేటర్ శ్రీను, కొనుగోలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ మత్స్య కారుల దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, నవంబర్ 21 (ప్రభాతవార్త



మత్స్య కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నామని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్‌బాబు అన్నారు. ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం, ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా లక్కారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ముందు సహకార జెండా ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, వెనుకబడిన జాతిని ముందుకు నడిపించడం కోసం యువతరాన్ని అభ్యుదయ మార్గంలోకి తీసుకరావడం కోసం పాటుపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పాశం రఘుపతి, మాజీ కార్యదర్శి పాశం శ్రీనివాస్, డైరెక్టర్లు పాశం లింగస్వామి, పాశం యుగేందర్, పాశం శ్రీను, పాశం జంగయ్య, పాశం రాజు, సభ్యులు పాశం అంజయ్య, పాశం మహేష్, పాశం వెంకటేశం, ఎలమోని శ్రీను, శంకర్, పాశం రాజేష్, పాశం నర్సింహా తదితరులున్నారు.

## శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

చౌటుప్పల్, నవంబర్ 21 (ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలో జాతీయ రహదారిపై వెలసిన శ్రీశ్రీశ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో గురువారం ఆలయ హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ పర్యవేక్షకులు కె.ఏడుకొండలు ఆధ్వర్యంలో నిర్వహించారు. గత 4 నెలల 20 రోజులకు గాను హుండీ ఆదాయం రూ.14,96,475లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహన్‌బాబు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ సత్తిరెడ్డి, అర్చకులు శివప్రసాద్ శర్మ, సేవా సమితి ప్రతినిధులు, పోలీసు, బ్యాంకు అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



# నిబద్ధతతో డేటా ఎంట్రీ ఆపరేటర్లు విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి నవంబర్ 21 ప్రభాతవార్త :*

సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ ఆపరేటర్లు ,డేటా నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా బాధ్యతాయుతంగా నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలోఏర్పాటు చేసిన, ఎన్యుమరేటర్లు, డేటాఎంట్రీ ఆపరేటర్ల శిక్షణ కార్యక్రమంలో డేటా ఏంట్రీ ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు . శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లడుతూ డేటా ఎంట్రీ నమోదు విధివిదానాలపై వివరించారు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలు గోప్యంగా ఉంచాలన్నారు. దరఖాస్తు ఫామ్ లను జాగ్రత్తగా ట్రంక్ పెట్టెలో భద్రపరచాలన్నారు. జిల్లాలో చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ పరిధిలోగల 5 మండలా లకు 500 మంది డేటా ఏంట్రీ ఆపరేటర్లకు ఉదయం శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.భువనగిరి రెవిన్యూ డివిజన్ పరిధిలోగల 12 మండలాలకు 800 మంది డేటా ఆపరేటర్లకు సాయంత్రం శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.సమగ్ర కుటుంబ సర్వే లో సేకరించిన సమాచారాన్ని డేటా ఆపరేటర్లు నిబద్ధతతో బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా పారదర్శకంగా ఎంట్రీ చేయాలన్నారు. జిల్లాలోని డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఈ శిక్షణ ఎంతో కీలకమని అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు మెరుగైన శిక్షణ అందించడం జరుగుతుందని డేటా ఎంట్రీ ఆపరేటర్లు బాధ్యతాయుతంగా తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే మన జిల్లా 5 స్థానం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఎన్యూమనేటర్లకు ప్రజలు సహకరిస్తున్నారని సర్వే వేగవంతంగా జరుగుతుందని అన్నారు.డేటా ఎంట్రీ ఆపరేటర్లకు నమోదు చేసిన ఫారం ల ద్వారా శిక్షణ లో క్షుణ్ణంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా పరిషత్ కార్యనిర్వహణాధికారి శోభారాణి, జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి శామ్యూల్ , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మిర్యాలగూడ మున్సిపాలిటీలో హైడ్రామా

### చైర్మన్ వైఖరిని నిరసిస్తూ..కాంగ్రెస్ కౌన్సిలర్ల నిరసన

### -ప్లేకార్డులతో కాంగ్రెస్ కౌన్సిలర్లు సమావేశం నుండి వాకౌట్

*మిర్యాలగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం హైడ్రామాతో ముగిసింది. కౌన్సిల్ సమావేశంలో గురువారం గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కమిషన్ల కోసం, తన గత అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు దొంగే..దొంగ దొంగా అని అరిచినట్లు చైర్మన్ తీరు ఉందంటూ ప్లకార్డులు చేతబూని కాంగ్రెస్ కౌన్సిలర్లు ముకుమ్మాడిగా కౌన్సిల్ సమావేశాన్ని వాకౌట్ చేశారు. నినాదాలతో హోరెత్తించారు...చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన గురువారం సాధార సర్వసభ్య సమావేశంనిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ కౌన్సిలర్లు చైర్మన్ అలస్యంగా రావడంపై అగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో ఇటీవల చైర్మన్స్వయంగా అక్రమ కట్టడాల వివరాలు, అధికారులు తీసుకున్న చర్యలు కోరుతూ దరఖాస్తు చేసుకోవడంపై ముడిపడ్డారు. దొంగే దొంగ దొంగ అంటు న్నాడు అంటూ ప్లకార్డులు చేతబూని చైర్మన్ వైఖరిపై నిరసిస్తూ సభలో నిరసన చేపట్టారు. ఎమ్మెల్యేకు తెలియకుండా సమావేశాన్ని ఎలాపెడతారని కాంగ్రెస్ కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరిస్తున్నామంటూ వచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, కొమ్మన నాగలక్ష్మి తదితరులు మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా తన అనుచరుడు, తన భార్య ప్రస్తుతంతాను చైర్మన్గా ఉంటూ అక్రమ కట్టడాలకు అందిన కాడికి కమిషన్లు తీసుకొని అనుమతులు ఇచ్చి, ఇప్పుడు తానే వివరాలు కోరుతూ మున్సి పాలిటీలోదరఖాస్తు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తన అక్రమాలు బయటపడకుండా కప్పిపుచ్చుకునేందుకు కొత్తరకం డ్రామాకు తెరతీసాడని అన్నారు.తన అక్రమాలు బయటపడకుండా ఉండేందుకు, తిరిగి కమిషన్లు దండుకునేందుకు హడావుడిగా కండువాలు మార్చి కాంగ్రెస్ పార్టీలో చేరాడని మొదటి నుండి తాము వ్యతిరేకిస్తూనే ఉన్నామని, అతని తీరుతో కాంగ్రెస్ బహిష్కరణ తప్పదని గ్రహించి అధికారులను ప్రజలను గందరగోళానికిగురి చేస్తూ అర్టిఐ దరఖాస్తు డ్రామా షురూ చేశాడని అన్నారు. దీనితో పాటు పేద ప్రజల కోసం నిర్మించిన మున్సిపల్ కాంప్లెక్స్ అడ్డుపెట్టుకొనిఖజానా నింపుకునే ప్రయత్నం చేస్తున్నాడని, కమిషన్లు కావాలనుకున్న ప్రతిసారి మున్సిపల్ కాంప్లెక్స్ టెండర్లు అంటూ షాపుల వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఇది అనవాయితీగా కొనసాగుతుందని అరోపించారు. ఇలాంటి అవినీతిపరులను కాంగ్రెస్ పార్టీలోకి రానివ్వమనిపెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకవెళ్లి పార్టీ నుండి బహిష్కరించేంత వరకు పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, 25వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్రెడ్డి, కౌన్సిలర్లు కొమ్ముున నాగలక్ష్మి, జావీదన, రుణాల్రెడ్డి, పందిరి అనిత, రామకృష్ణ తదితరులున్నారు.



# ధ్రువపత్రాలు లేని వాహనాలు నడిపితే సీజ్ చేస్తాం

### -26 ద్విచక్రవాహనాలు సీజ్

*మిర్యాలగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త*

ధ్రువ పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాటిని సీజ్ చేయడంతో పాటుకేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. అపరేషన్ చెబుత్రలో భాగంగా మిర్యాలగూడడిఎస్పి కె.రాజశేఖర్రాజు అదేశాల మేరకు బుధవారం అర్ధరాత్రి తర్వాత మిర్యాలగూడ పట్టణంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎలాంటి కారణం లేకుండా అకారణంగా రోడ్లపై తిరుగుతున్న 32 మందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు 26 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ పత్రాలు లేనివాహనాలపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి మరొకసారి అర్ధరాత్రిలు రోడ్డుపై కనిపిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ



తనిఖీల్లో మిర్యాలగూడ ఒన్టౌన్ సిఐ కోట కరుణాకర్, టూటౌన్ సిఐ పి.నాగార్జున,ఎస్ఐలు బి.సుధీర్కుమార్, బి.రాంబాబు, శ్రీనివాస నాయక్లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డీలర్లు నాణ్యతా ప్రమాణాలను పాటించాలి

### అధిక రేట్లకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

### వ్యవసాయ శాఖ అధికారి డి మల్లేష్

*భువనగిరి రూరల్ నవంబర్ 21ప్రభాతవార్త :*



భువనగిరి పట్టణంలోని రైతు వేదికలో గురువారం ఎరువులు, విత్తనాల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ యాసంగి సీజన్ ఆరంభమైందనీ డీలర్లు అందరూ నాణ్యమైన ప్రభుత్వ అధికారులచే ఆమోదించబడిన విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మాలని, ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ అమ్మినట్లయితే అట్టి డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. దుకాణంలో విత్తనాలకు సంబంధించిన పత్రాలను,రిజిస్టర్లను అందుబాటులో ఉంచాలని,రైతులు తీసుకున్న విత్తనాలకు రసీదు ఇవ్వాలని సూచనలు చేశారు. రైతులు సంయమనం పాటించి నాణ్యమైన విత్తనాలు తీసుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి ఏ ఓ, ఏడీలు, ఏవోలు, డీలర్లు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్యబీబీనగర్,

*నవంబర్ 21 ప్రభాతవార్త:*

యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలో కొండమడుగులో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన చిన్నగల్ల బాబు (29) ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటి నుండి బయలుదేరి వెళ్ళిన బాబు రాత్రి వరకు ఇంటికి చేరుకోక పోవడంతో ఆందోలనకు గురైన కుటంబ సభ్యులు వెతకడం ప్రారంభించారు. గురువారం సాయంత్రం గ్రామానికి చేరువలోని కేపాల్ రోడ్డుకు దగ్గరలో చెట్టుకు ఉరివేసుకొని బాబు మృతదేహాన్ని అటుగా వెళ్తున్న గొర్ల కాపరి గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాబు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చన్న కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# బాలల హక్కులపై వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలు

*భువనగిరి రూరల్ నవంబర్ 21 ప్రభాతవార్త :*

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం బాలల దినోత్సవం సందర్భంగా భువనగిరి లోని గ్రేస్ చిల్డ్రన్ హోమ్ లోని బాలురకు బాలల హక్కులపై వ్యాస రచన, చిత్రాలేఖనం పోటీలను నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి మాధవిలత చిల్డ్రన్స్ హోమ్ని సందర్శించి పోటీలో పాల్గొని ఉత్తమ ప్రావీణ్యంతో రాసినవారికి, పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందచేసారు.



# మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ఎదగాలి

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

*భువనగిరి నవంబర్ 21, ప్రభాతవార్త :*

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి అన్ని రంగాలలో ముందుకు తీసుకొని వెళ్లడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను భువనగిరి శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి క్యాంటీన్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు చేసే ప్రతి కార్యక్రమం ప్రభుత్వం ద్వారానే ముందుకు పోతుందని అన్నారు. బ్యాంకు రుణాలు పూర్తి స్థాయిలో నూటికి నూరు శాతం అప్పు తిరిగి చెల్లిస్తూ ఆర్థికంగా మహిళలు ఎదుగుతున్నారని తెలిపారు. పొదుపు చేసుకొని పొదుపు ద్వారా లోన్ తీసుకొని వృత్తిలోకి ముందుకు రావడం చాలా గొప్ప విషయమని అన్నారు. మహిళలు తీసుకున్న రుణాన్ని ఆలస్యం చేయకుండా చెల్లిస్తున్నారు కాబట్టి మహిళలకు బ్యాంకులు రుణాలు ఇస్తుందని వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఒక స్థాయిలో ఉంటే కుటుంబం ఆర్థికంగా ఎదుగుతురాని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి కోటి మందిని కోటీశ్వరులను చేసే విధంగా ఆలోచన చేస్తున్నారని అన్నారు. ముందు ముందుకు మీకు మంచి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. సోలార్ ప్లాంట్ పెట్టుకోవచున్నని కరెంట్ కూడా మీరే ఉత్తతి సప్లై చేయవచ్చునని, ప్రభుత్వం మహిళలకు అనేక కార్యక్రమాలు ఇచ్చే అవకాశం కల్పిస్తున్నారు. జిల్లాలో 5 మహిళా శక్తి క్యాంటీన్ లు వచ్చాయని అన్నారు. ప్రజాపాలన లో భాగంగా మహిళలకు చేయూత నిచ్చే విధంగా పావలా వడ్డీ రుణాలు ఇవ్వడం జరిగింద౼న్నారు. జిల్లా లో స్త్రీ శక్తి మహిళా భవన్ కేటాయించడం జరిగిందని దానికి కావాల్సిన భూమిని కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను అన్ని విధాలుగా ఆర్థికంగా స్వయం సమృద్ధి చేస్తుందని, ప్రభుత్వం ఏ కార్యక్రమం మొదలు పెట్టిన మహిళల సంక్షేమ పథకాల ద్వారానే మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంకు అయ్యే ఖర్చు కుటుంబానికి ఒక పెట్టుబడిగా మారిందన్నారు. ఫుడ్ సేఫ్టీ అథారిటీ ద్వారా ట్రైనింగ్ పొందిన మహిళా ద్వారా మహిళా శక్తి క్యాంటీన్ పెట్టడం అనందగా అన్నారు. క్యాంటీన్ ఒక మంచి వాతావరణంలో, రంగులతో అందంగా ఉందన్నారు . బ్యాంకులు ద్వారా వచ్చిన లోన్ లతో చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జిల్లా ముఖ్య కార్యనిర్వాహక అధికారి శోభారాణి, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చి స్తి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామానుజా రెడ్డి, డిపియమ్, ఏ పియమ్ లు, మహిళా శక్తి సంఘం అధ్యక్షురాలు రేణుక, స్వయం సహాయక సంఘాలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







# సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 87 శాతం సమగ్ర సర్వే పూర్తి

## జిల్లా అదనపు కలెక్టర్

*రాంబాబునేరేడుచర్ల నవంబర్21( ప్రభాతవార్త).*

రాష్ట్రప్రభుత్వంఅత్యంతప్రతిష్టాత్మకంగాచేపట్టినసమగ్రకుటుంబసర్వే సూర్యాపేటజిల్లావ్యాప్తంగాఇప్పటివరకు 87 శాతం పూర్తయినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పర్సరాంబాబు తెలిపారు, ఆయన గురువారం నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా



మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 369040 గృహాలకు గాను 319100 గృహాల సమగ్ర సర్వే పూర్తయిందని పేర్కొన్నారు, పూర్తయిన సర్వే వివరాలను మున్సిపాలిటీ, మండలాల పరిధిలో డాటా ఎంట్రీ ప్రారంభమైందని తెలిపారు, ఆయా గృహాల్లో అందుబాటులో లేనివారు ఇతర ప్రాంతాలో ఉండేవారి సర్వే మాత్రమే పూర్తికాలేదని 2,3 రోజుల్లో నూరు శాతం సమగ్రకుటుంబ సర్వే పూర్తవుతుందని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వేలో జిల్లా ఐదవ స్థానంలో ఉందని పేర్కొన్నారు, ఇప్పటివరకు 70 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యాన్ని, 2100 మెట్రిక్ టన్నుల సన్నధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు, 12 లక్షల రూపాయల బోనస్ ను రైతులకు చెల్లించినట్లు వివరించారు, ఇంటి పన్ను వసూళ్లపై మున్సిపల్ కమిషనర్ యడవల్లి డవల్లి అశోక్ రెడ్డిని, ఎండిఓ సోమ సుందర్ రెడ్డినిఅడిగితెలుసుకున్నారు, ప్రస్తుతం వరికోతల ుకొనసాగుతున్నందున ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు, మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ వసుళ్లపైకమిషనర్ అశోక్ రెడ్డిని ఆరా తీశారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురభి సైదులు, ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ మోనిక ఎంపీ ఓ బి హరి సింగ్ పాల్గొన్నారు

# అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవ్

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త :*

పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజన పథకంలో వీధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు .గురువారం ఆయన మధ్యాహ్న భోజన పథకము అమలుపై జిల్లా లోని మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, స్పెషల్ అధికారులు, కెజిబివి ,ఆదర్శ పాఠశాలల ప్రధానాచార్యులకు జూమ్ మీటింగ్ ద్వారా నవాచనలు, నలవాలు చేయడంతో పాటు పాఠశాలలో పరిశుభ్రమైన వాతావరణములో తాజా కూరగాయలు , నాణ్యమైన ఇతర వంట దినుసులు ఉపయోగించి తగురీతిలో



శుభ్రపరచబడిన వంట పాత్రలలో వండిన భోజనము ను ముందుగా ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన ఇంచార్జీ రుచి చూసిన తదుపరి మాత్రమే విద్యార్థులకు వడ్డించాలన్నారు. మండల విద్యాధికారులు వారి వారి పరిధిలో పాఠశాలలనుసందర్శించి విద్యార్థిని, విద్యార్థులకు అంద చేయబడుచున్న మధ్యాహ్న భోజనమును పరిశీలించాలన్నారు జిల్లాలోని మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు, స్పెషల్ అధికారులు ,కేజీబీవి, ఆదర్శ పాఠశాలల ప్రధానాచార్యులు మధ్యాహ్న భోజనము విషయములో అత్యంత శ్రద్ధ వహించాలని, అశ్రద్ధ వహించినచో భాద్యుల పై శాఖాపరమైన చర్యలు తప్పు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర అస్పత్రికి దీటుగా ప్రాంతీయ అసుపత్రిని తీర్చిదిద్దుతాం

## -ఎమ్మెల్యే బిఎల్అర్, ఎంపి రఘువీర్‌రెడ్డి

*మిర్యాలగూడ, నవంబర్ 21 ప్రభాతవార్త*

వ్యాపార, వాణిజ్య, విద్యా, పారిశ్రామిక రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలోని ప్రాంతీయ అసుపత్రిని దాతల సహకారంతోరోగుల సౌకర్యార్థం జిల్లా కేంద్ర అసుపత్రికి దీటుగా తీర్చిదిద్దుతామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. స్థానిక ప్రాంతీయ అసుపత్రిలోకిడ్ని వ్యాధిగ్రస్తులకు అవసరమైన డయాలసిస్ యంత్రాలను సమకూర్చడంలో భాగంగా వైద్య అరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ్మ సహకారంతో అదనంగాఏర్పాటు చేసిన 5 డయాలసిస్ యంత్రాలను గురువారం నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి పేద, మధ్యతరగతి రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు స్థానిక ప్రాంతీయ అసుపత్రిని కార్పొరేట్‌స్థాయిలో తీర్చిదిద్దేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు అయన తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు దాతల సహకారంతో అసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ అసుపత్రి అభివృద్దిలో తమ నిధులతో మరిన్ని సౌకర్యాలు మెరుగుపర్చేందుకు కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి మిర్యాలగూడకు మెడికల్ కళాశాల మంజూరుకి ప్రయత్నం చేస్తామన్నారు. పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దీరావత్ స్కైలేనాయక్, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, ముదిరెడ్డినర్సిరెడ్డి, రవినాయక్, చల్లా నాగమ్మవెంకన్నయాదవ్, క్రికెట్ జాని, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకిరామ్‌రెడ్డి, నాయకులు బెజ్జం సాయి, చిలుకూరి బాలు, అజారుద్దీన్, లక్ష్మినారాయణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





## పి.ఆర్. టి. యు. జిల్లా కార్యవర్గంలో రాజపేట మండలం నుండి పలువురికి చోటు.

రాజపేట నవంబర్ 21 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా పి. ఆర్. టి. యు. టి. ఎస్. కార్యవర్గం లో రాజపేట మండలానికి చెందిన ఉపాధ్యాయులకు అవకాశం కల్పించారని రాజపేట మండల శాఖ అధ్యక్షులు సుబ్బరాజు తెలిపారు. గురువారం ఆయన విలేకరులకు వివరాలు చెప్పారు.రాజపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులైన ఇప్ప సంజీవులు, జక్కుల ప్రభాకర్ లను అసోసియేట్ అధ్యక్షులు గా, దూది వెంకటాపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు బట్టికాడి స్వరూప ఉపాధ్యక్షులు గా, దూది వెంకటాపురం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రాగుల రవీందర్, పారుపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పొట్టబత్తిని రాంప్రసాద్ లను కార్యదర్శులు గా ఎన్నిక అయినట్లు వివరించారు. వీరికి రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు, వీరి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూధన్ , మండలం అధ్యక్షులు సంపతి సుబ్బరాజు ,ప్రధాన కార్యదర్శి గౌటె బాలరాజు , మండల, రాష్ట్ర, కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు

## ఘనంగా మత్స్య కార్మికుల దినోత్సవం

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:



భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సంఘ భవనంలో గురువారం మత్స్య కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సంఘ భవనం ఆవరణలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జినుకల బసవయ్య ,కార్యదర్శి చింతల యాదగిరి, సంఘం నాయకులు వనం అశోక్, జినుకల భాష, పోనమోని నరసింహ ,చింతల శంకర్, బాలకృష్ణ ,కోసిన శంకర్, చింతల రామచంద్రం ,చెక్క బసవరాజ్, పోనమోని సహదేవ్, వనం రాందాసు ,చెక్క రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

సూర్యాపేట గురువారం 21 ప్రభాతవార్త:



పట్టణం నందు శాంతినగర్ తన నివాసం లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి షప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగను అదికారికంగా నిర్వ హించాలని కోరుతూ, గత ప్రభుత్వం ఒక్కొక్క నియోజకవ ర్గమునకు క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రేమ విందు కార్యక్రమమునకు రెండు లక్షల రూపాయలు ఇచ్చిందని,ఆలాగే పేద క్రైస్తవులు సంతోషం గా పండుగ జరుపుకోవాలని ఒక్కొక్క నియోజకవర్గంనకు 1000 జతల వస్త్రాలు అందించిందని,ఆ విధముగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎక్కువ బడ్జెట్ కేటాయించి అధికారికంగా పాత సంప్రదాయాన్నే కొనసాగించాలని అన్నారు.

## మృతుని కుటుంబానికి గౌటె ఫౌండేషన్ సాయం

రాజాపేట,నవంబర్21ప్రభాతవార్త



రాజపేట మండల కేంద్రంలోని కొత్త కాలనీలో గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన మేకల వెంకటేష్ కుటుంబానికి గురువారం గౌటే లక్ష్మణ్ 50 కిలోల బియ్యం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బిల్లకూరి నరసయ్య, తాళ్లపల్లి ప్రవీణ్, చిన్న వరిమడ్ల కనకయ్య, గౌటే కృష్ణ, ఎనబోయిన వెంకటేష, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌటె ఫౌండేషన్ నిర్వాహకులు గౌటే లక్ష్మణ్ కు కృతజ్ఞతలు చెప్పారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డిఓ

తిరుమలగిరి నవంబర్ 21 ప్రభాతవార్త.



తహసీల్దార్ కార్యాలయములో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వేను యొక్క డేటా ఎంట్రీ ని చేస్తున్న విధానాన్ని ఆర్డిఓ ఆర్ .వేణు మాధవరావు పరిశీలించారు. డాటా ఎంట్రీ చేసే క్రమంలో ఎలాంటి తప్పులు లేకుండా చేయాలని వారికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.హరిప్రసాద్ డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహమ్మద్ ఆర్.ఐ మద్దూర్ బాబా లు డేటా ఎంట్రీ ఆపరేటర్స్ మరియు కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శిగా చెరుకుపల్లి సతీష్



.. సూర్యాపేట నవంబర్ 21 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అన్ని అనుబంధ సంఘాలకు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజ కవర్గ కోఆర్డినేటర్ ఎర్ర వీరస్వామి నియోజకవర్గం ఇంచార్జ ములకలపల్లి రవి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. మహా జననేత ..మాన్యశ్రీ మందకృష్ణ .. ఆదేశాల మేరకు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ , జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు ,చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ ,సూర్యాపేట మున్సిపాలిటీ 5వ వార్డుకు చెందిన చెరుకుపల్లి సతీష్ ను ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది అని ఒక ప్రకటన లో తెలిపారు

# సీపీఎం 21వ నల్లగొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### - సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

కొండమల్లేపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభలు డిసెంబర్ 2,3,4 తేదీల్లో మిర్యాలగూడలో జరగనున్నాయని ఆ మహాసభల జయప్రదానికి ప్రజలందరూ సహకరించాలని సీపీఎం రా ష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య పిలుపునిచ్చారు. గురువారం రోజున సీపీఎం మల్లేపల్లి మండల మూడో మహాసభ మండల కేంద్రంలో జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ డిసెంబర్ 2న భారీ బహిరంగ సభ ఎర్ర చొక్కాలు చీరలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని 3,4 తేదీల్లో జరిగే మహాసభల్లో జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమం రూపొందిస్తామని అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీప నాయకత్వంలోని మోడీ సర్కార్ ప్రవేటీకరణ మతోన్మాద విధానాలి న్న మరింత ముందుకు తీసుకపోతుందని విమర్శించారు. అందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తుందని విమర్శించారు. అనేక వాగ్ధానాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించి మాటలతో



కాలయాపన చేస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆందోళన పోరాట కార్యచరణను ఈ మహాసభల్లో రూపొందిస్తామని తెలియజేశారు. ఈ మహాసభల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్, మండల కార్యదర్శి రమావత్ లక్ష్మణ్ నాయక్, నాయకులు సుజాత, శ్రీనివాస్, సత్యనారాయణ చారి, వెంకటయ్య, యాదగిరి, బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి పత్తి కూలీలను ఆటోలో ఎక్కించుకొని ప్రయాణిస్తున్న ఆటో సీజ్

కొండమల్లేపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:

మండల పరిధిలోని 6గంటల సమయంలో పెండ్లిపాకల నుంచి చింతపల్లి వైపు ఆటోలో పరిమితికి మించి 20మంది పత్తి కూలీలను ఎక్కించుకొని నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా నడుపుతూ ప్రమాదం జరిగే అవకాశం ఉందని భావించి అట్టి ఆటోను కొండమల్లేపల్లి చౌరస్తాలో ఆపి అట్టి ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్ అయినా వడ్త్యా హనుమంత్‌పై కేసు నమోదు చేశామని ఎస్ఐ ముత్యాల రాంమూర్తి తెలిపారు. ఆటో డ్రైవర్లకు, ఇతర ట్రావెల్ వాహనాలకు పోలీసులు వారి సూచన ఎవరైనా పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎక్కించుకున్న అట్టి వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.



## పతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల పంపిణీ

మద్దిరాల, నవంబర్ 21 ప్రభాతవార్త:



చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ మండల స్థాయిలో మండల కేంద్రంలోని జిలా ్ల పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ పాఠశాలల విద్యార్థులకు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ బహుమతి మండల పరిధిలోని గోరంట్ల జిల్లా పరిషత్ విద్యార్థులు శివసాగర్, నితిన్ ద్వితీయ బహుమతి మండల పరిధిలోని చిన్న నెమిలా గ్రామం జిల్లా పరిషత్ చెందిన విద్యార్థులు తేజశ్రీ, శిరీష, కార్తీక్ విద్యార్థులకు బహుమతులు ఎంఈవో వెంకట్ నారాయణగౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఫీ, ఎండీ షరీఫ ఉన్నిసాబేగం, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సల్మాన్, ఉపేందర్, ఇందిరా, రమేష్, బిక్షం, శ్రీను, ప్రభాకర్, శిరిష విద్యార్థులు పాల్గొన్నారు.